నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 24 సెప్టెంబర్ 2025 | పేజీలు 14


- పంచాయతీలో పలు చోట్ల వెలగని వీధి లైట్లు
- పంచాయతీ పాలక మండలి మాట బేఖాతరు
- మీరు వైకాపా పాలక మండలి.. మీరు చెప్పింది నేను చేయను
- ఏదైనా ఆ నాయకుడు చెబితేనే చేస్తా
- బిల్ అడిగినందుకు తొలగింపా?



## పంచాయతీ కార్యదర్శి పనితనం

### అక్రమంగా..

# గుత్తేదారుడి తొలగింపు!

**తనకు అనుకూలమైన వ్యక్తికి ఆపని కట్టబెట్టిన వైనం**

//రేణిగుంట, మేజర్‌న్యూస్//

రేణిగుంట మేజర్ పంచాయతీలో నిత్యం వివాదాలతో మూడు పువ్వులు ఆరు కాయలతో అభాసుపాలవుతున్న ఘటన. రేణిగుంట పంచాయతీ కార్యదర్శి స్థానబలం ఏమో కానీ ఇక్కడ వచ్చే ఆదాయాలతో ఇక్కడికి వివాదాస్పద అధికారులు వస్తారా..? లేక ఇక్కడికి వచ్చాక వివాదాస్పద అధికారులుగా మారుతారా అన్న పరిస్థితులు దర్శనమిస్తుంటాయి. ఈ స్థానంకి వచ్చిన ప్రతి అధికారి ఉద్యోగం తప్ప రాజకీయాలు మాత్రమే చేస్తారు. స్థానిక నేతలతో ఒకరిపై ఒకరికి మాటలు చెబుతూ వీరు చేయాల్సిన పనులు గుట్టు చప్పుడు కాకుండా చేసుకుంటూ అందినకాడికి దండుకుంటున్నారు. వివరాల్లోకెళ్తే...

రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో 20 వార్డులకు గాను ఉదయం రాత్రి వీధిలైట్లు ఆఫ్ చేసి ఆన్ చేయుటకు మరియు వీధిలైట్లు మరమ్మ తులకు టెండర్ పద్ధతిలో గుత్తేదారును ఆహ్వానించి చేస్తున్న పద్ధతికి తూట్లు పొడుస్తూ వివాదాస్పద నిర్ణయాలతో 12 ఏళ్లుగా పంచాయతీలో విద్యుత్ పనులకు సంబంధించి గుత్తేదారుడుగా ఉన్న వ్యక్తిని తొలగించిన పంచాయతీ కార్యదర్శి. సరిగ్గా నాలుగు నెలల క్రితం పూర్వ పంచాయతీ కార్య దర్శి ఇచ్చిన ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ సరైన కారణాలతో రద్దు పరచకుండా పంచాయతీ పాలక మండలి సభ్యులు తీర్మానం లేకుండా నూతన వ్యక్తిని నియమించడంపై పంచాయతీలో తీవ్ర దుమారం లేస్తోంది.

మిగతా 2లో..



8లో

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు

# అంకురార్పణం

**విశ్వక్సేనుల వారి వాహనంలో ఊరేగింపు**







## ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా

# అవగాహన కల్పించాలి

ప్రకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించిన రైతులను సన్మానించిన కలెక్టర్ సుమిత్ కుమార్

5లో..

## వైద్యఆరోగ్యశాఖలో కీచక ఉద్యోగిపై

## కమిటీ నివేదిక

# కాలయాపన





**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో థర్డ్ క్లాస్ , ఫోర్త్ క్లాస్ ఉద్యోగాలకు చెందిన కొంతమంది మహిళ ఉద్యోగులను మానసికంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్న ఓ సూపర్డెంట్ స్థాయి కీచక ఉద్యోగి తన వేధింపులను నేటికీ కొనసాగిస్తున్నాడని తెలుస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కీచక ఉద్యోగి అనే శీర్షికతో నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే అయినా ఆకీచక ఉద్యోగి ఏమాత్రం ఆధరక, బెదరక తన అరాచకాలను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కీచక ఉద్యోగిపై వచ్చిన వార్తకు స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న సెంటర్లలో లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వారిపై విచా రణ చేపట్టి తగిన నివేదికను వారం రోజుల్లోగా అందించాలని నిర్ణయించి అం దుకు సంబంధించి సెక్సువల్ అరాస్మెంట్ కమి టీని సైతం ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఐదు మంది సభ్యులు ఉన్న ఆ కీచక ఉద్యోగి పట్ల ఎలాంటి నివేదికను ఇప్పటివరకు

మిగతా 2లో..

- ఫిర్యాదుదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న కీచక ఉద్యోగి..
- కమిటీ కాలయాపనపై మర్మం ఏమిటి?
- రహస్య విచారణ చేపడితే వస్తామంటున్న బాధితులు..

### పంచాయతీ కార్యదర్శి పనితనం

# అక్రమంగా గుత్తేదారుడి తొలగింపు

## మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి గత కొద్దిరోజులుగా గుత్తేదారుడు తన చేసిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించాలని అడుగుతున్న నేపథ్యంలో ఆ బిల్లులకు తనకు ఏమి సంబంధం ఆ బిల్లులు పెట్టడం వల్ల తనకేమైనా లాభం ఉందా అన్న పంతాలో వ్యవహారిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న గుత్తేదారుడు.

### గుత్తేదారుడుకి రాజకీయరంగు..

కార్యదర్శితో బిల్లుపై ప్రస్తావించిన ప్రతిసారి గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి , స్తానిక వైసీపీ నాయకులతో నేటికి సంబంధాలు ఉన్నాయంటూ ప్రస్తావిస్తున్నారు అంట. గతంలో కూడా పూర్వ ఎమ్మెల్యే దిగిన ఫోటోలు ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సన్నిహితులకు పంపించి తొలగింపు కార్యక్రమం చేపట్టిందని గుత్తేదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. దీనికి తోడు బిల్లులు పెట్టడం వల్ల తనకేమైనా లాభం, లబ్ధి చేకూరుతుందా అన్న వ్యవహార శైలిలో ప్రస్తావిస్తుందని పలువురితో చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఏదైనా ఆ నాయకుడు చెబితేనే చేస్తా..... పంచాయతీలో సర్పంచ్ మరియు పాలక మండలి



కాంట్రాక్ట్ వచ్చినట్లు ఒప్పంద పత్రం

ఉన్న నేపథ్యంలో పంచాయతీ అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చెల్లింపులకు సంబంధించి పాలకమండలి తీర్మానం ద్వారా చేయాల్సిన పలు పనులు అధికార పార్టీ చెందిన నాయకుడు చెబితేనే చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అధికారి వివాదాస్పద నిర్ణయాలపై పలువురు పంచాయతీ పాలకమండలి సభ్యులు ఇదేంటని ప్రశ్నిస్తే మీది వైసీపీ పాలకమండలి ప్రస్తుతం ఉన్నది కూటమి ప్రభుత్వం ఏదైనా పనులకు సంబంధించి పట్టణానికి చెందిన ఆ నాయకుడు చెబితేనే నేను చేస్తాను అన్న రీతులో సమాధానం వస్తుందట. తన అనుకూలమైన వ్యక్తికి కట్టబెట్టిన వైనం.. పంచాయతీ పాలకమండలి , పూర్వ కార్యదర్శి ఇచ్చిన తీర్మానంను ఏ మాత్రం లెక్కచేయకుండా రద్దు పరచకుండా, ఇస్తాను సారంగా గుత్తేదారుడుని తొలగించి కనుక అనుకూలమైన వ్యక్తిని ఆగమేగలతో నియామకం చేపట్టారు. ఈ కార్యదర్శి గతంలో పోరుగు నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో తనకు అనుకూలమైన అక్కడి గుత్తేదారుడికి అప్పగించారు. ఈ తొలగింపు నియామకం సంబంధించి రేణిగుంట ఎంపీడీవో రవిచంద్రను వివరణ కోరగా ఈ విషయం నా దృష్టికి రాలేదు కార్యదర్శితో చర్చించి విచారిస్తాను తెలిపారు.

### వైద్య ఆరోగ్య శాఖ కీచక ఉద్యోగిపై

# కమిటీ నివేదిక కాలయాపన..

## మొదటిపేజీ తరువాయి

అందించినట్లు కనిపించడం లేదు. అసలు కమిటీలో సభ్యులు విచారణకు సంబంధించి ప్రయత్నాలు కూడా చేసి నట్లు కనిపించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమౌతోంది. అంతేకాకుండా ఆ కీచక ఉద్యోగి తన పలుకుబడితో ఎవరినైతే అతగాడు లైంగికంగా అరాస్మెంట్ చేశాడో వారిని నేరుగా కాకుండా పరోక్షంగా చరవాణిల ద్వారా తనపై విచారణ కమిటీకి చెబితే మీ ఉద్యోగాలు ఉండవని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు కూడా సంబంధిత శాఖలో కొంతమంది గుసగుసలాడుతున్నారు. ఆ కీచక సూపర్డెంట్ స్థాయి ఉద్యోగి తనకు అండగా ఉండే యూనియన్ నాయకులతో కుమ్మక్కై వారి ద్వారా కూడా ఎవరైతే తనపై ఫిర్యాదుకు సిద్ధపడ్డారో వారి గురించి వారికి చెప్పి వారి ద్వారా కూడా బెదిరింపులకు పాల్పడు తున్నట్లు తెలియవస్తోంది. అంతేకాకుండా ఇతగాడు మదనపల్లిలో పనిచేస్తున్న సమయంలో అలాగే మహల్ నందు విధులు నిర్వహిస్తున్న సమయంలో అక్కడ కూడా ఇదేవిధంగా సెక్సువల్ అరేంజ్మెంట్కు కొంతమంది మహిళా సిబ్బందిపై పాల్పడ్డాడని సూర్య కథనం తర్వాత కమిటీకి నివేదించేందుకు వచ్చిన వారిని గుర్తించి వారిని కూడా భయపించి తరిమివేసినట్లు కూడా గుసగుసలు. అలాగే వాయల్పాడు కస్టర్లు పనిచేసిన సమయంలో ఇతగాడు పాల్పడిన అవినీతి అరాచకాలను కూడా రహస్యంగా అందించేందుకు వచ్చిన కొంత మంది సిబ్బందిని కూడా వదలకుండా తనకు వత్తాసుగా ఉన్న కొంతమంది యూని యన్ నాయకుల ద్వారా అడ్డుకున్నట్లు రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ కీచక ఉద్యోగి కి కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నియమించిన కమిటీలో ఓ ప్రబుద్ధుడు అండగా ఉన్నట్లు కూడా ఆరోపణలు గొప్పమంటు న్నాయి. దీంతో ఆ కమిటీ సైతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చెప్పిన గడువులోగా విచారణ గాని నివేదికను గాని అందించ కుండా కాలయాపన చేస్తున్నట్లు తెలు స్తోంది. ఏది ఏమైనా కీచక ఉద్యోగిపై వస్తున్న ఆరోపణలు నిజమేనని పరోక్షంగా కొంతమంది ఉద్యోగస్తులు చెబుతున్న విచారణకు ఉపక్రమించకపోవ డం విడ్డూరంగా ఉందని కూడా కొంతమంది బాధ్యత మహిళా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొంతమంది బాధితు లు కమిటీలోని ఓ అధికారి తమను తాను నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య విభాగం వద్దకే వచ్చి ఫిర్యాదు చేయాలని అప్పుడే విచారిస్తామని పరోక్షంగా చెప్పడంతో తాము రహ స్యంగా విచారణ చేపట్టి తమ పేర్లను గోప్యంగా ఉంచి తేనిజాలు చెబుతామని కమిటీ సభ్యులు అందరూ ఉంటేనే వస్తామని కూడా చెప్పినట్లు తెలుస్తోంది. ఈ కీచక ఉద్యో గిని ఇదే కార్యాలయంలో కొనసాగిస్తే క్రింది స్థాయి మహి ళా సిబ్బంది పనిచేయడానికి భయపడే పరిస్థితి ఏర్పడక తప్పదు అని కూడా తెలుస్తుంది.



# పట్టుకుంటారు.. సర్దుకుంటారు..

**ముడుపుల అందుకుని నిందితులను వదిలేస్తున్నట్లు ఆరోపణలు**

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** అక్రమ మద్యం దుకాణాలపై విస్తృతంగా దాడులు చేస్తారు... దాడుల్లో మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని అక్రమ వ్యాపారులను అదుపులోకి తీసుకొని గుట్ట చప్పుడు కాకుండా చేతివాటంతో గంటల వ్యవది ,లో వదిలేస్తున్న నాయుడుపేట ఎక్సైజ్ శాఖ పని తీరుపై స్థానికులు సర్వత్రా విమర్శలు గుప్పిస్తు న్నారు. మంగళవారం రాత్రి పునబాక పంచా యతీ పరిధిలో అక్రమ మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేశారు. ఈదాడుల్లో 50 మద్యం బాటిళ్లు, అక్రమ మద్యం వ్యాపారిని అదుపులోకి తీసుకొని ఆ శాఖ కార్యాలయానికి తరలించారు. అదే విధం గా నాలుగు రోజుల కిందట పునబాక పంచా యతీ పరిధిలోనే మరో అక్రమ మద్యం దుకాణం పై దాడులు చేసి భారీగా మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కానీ గుట్టు చప్పుడు కాకుండా మంతనాలు చేసుకొని చేతివాటంతో వదిలేసిన సంఘటనపై స్థానికులు బాహాటకంగా విమర్శలు గుప్పిస్తున్నారు. గత కొంతకాలంగా ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు మద్యం షాపులపై దాడులు చేయడం.. మద్యం బాటిళ్లను, అక్రమ మద్యం వ్యాపారులను అదుపులోకి తీసుకుని వారితో మంత్రాలు చేసి భారీ మొత్తంలో ముడుపుల అందుకుని నిందితులను వదిలేస్తున్నట్లు ఆరోప ణలు వినిపిస్తున్నాయి. దాడులు చేపట్టిన సమ యంలో మీడియా ప్రతినిధులకు ఎలాంటి సమా చారం పొక్కకుండా తగిన జాగ్రత్తలు తీసుకుం టున్నట్టు తెలుస్తుంది. నాయుడుపేట ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరుపై జిల్లా ఉన్నతాధి కారులు ప్రత్యేక దృష్టి పెట్టి అవినీతి అధికారుల భరతం పట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసిన తాసిల్దార్..



**రేణిగుంట, మేజర్న్యూస్:** రేణిగుంట మండల పరిధిలో ఇసుక ట్రాక్టర్ల సీజ్ చేసి గాజులమండ్యం పోలీస్ స్టేషన్కు తరలించిన రేణిగుంట మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. మంగళవారం మండలం లోని పిల్లపాలెం గ్రామ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాపై పిర్యాదులు రావడంతో తాసిల్దార్ సిబ్బందితో దాడి చేసి ఒక జేసీబీ, నాలుగు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి గాజులమండ్యం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన బొజ్జల రిషిత రెడ్డి



**తొట్టంబేడు, మేజర్న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును తొట్టంబేడు మండలం లింగమ నాయుడు పల్లె గ్రామానికి చెందిన కె శివ కుమార్ కుటుంబ సభ్యులకు 4,76,000 రూపాయలు చెక్కును బొజ్జల రిషిత రెడ్డి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు సారే సమర్పించిన చల్లా బాబు



**- పూర్ణకుంభ కలశంతో స్వాగతం పలికిన ఈఓ**

**- బాల త్రిపుర సుందరి గా భక్తులకు దర్శనమిచ్చిన బోయకొండ గంగమ్మ**

**పుంగనూరు, మేజర్న్యూస్ :** నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారికి సారే సమర్పించడానికి తీసుకొచ్చారు . మంగళ వాయిద్యాల నడుమ పూర్ణ కలశం తో ఆలయ ఈ ఓ స్వాగతం పలికారు. దసరా బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తి ముగ్గురమ్మల మూల పుట్టమ్మ కడుపు పెద్దమ్మ మాయమ్మ మహాతల్లి జగన్మాత జగజ్జనని లోకమాత లోకదాయని అయిన శ్రీ బోయకొండ గంగమ్మ కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారి కృపాకటాక్షాలతో పది కాలాలపాటు పరిపాలన సాగించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి , గువ్వల రమేష్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు సివిరెడ్డి , వెంకట ముని ,ఏఎంసీ చైర్మన్ సమీపతి యాదవ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్ మంగళం సోమశేఖర్ కూటమి నాయకులు చైతన్య రాయల్, నరేష్ రాయల్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### యాంటీ ర్యాగింగ్పై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాల యంలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, నషాముక్తి, సీ బాక్స్ కమిటీలు ద్వారా మంగళవారం అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయం సాహిత్య సంస్కృతి డీన్, విజిలెన్స్ ఆఫీసర్ ప్రొ.సత్యనారాయణాచార్య, సాహిత్య విభాగం అధ్యక్షులు ప్రొ.కె.రాజగోపాలన్ యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ కూడా చక్కటి క్రమశిక్షణ కలిగి స్నేహభావంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నషాముక్తి నోడల్ ఆఫీసర్ డా.డి.జ్యోతి, ర్యాగింగ్ నిరోధక నోడల్ అఫీసర్స్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ, ప్రొ.ఆర్ దీప్త, సీ-బాక్స్ నోడల్ ఆఫీసర్స్ డా.జి.నాగలక్ష్మి, డా.మేరీ సుజాత పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో అనాదీనం, పోరంబోకు భూములను కాపాడండి



**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలంలోని రంగనాథపురం రెవెన్యూ పరిధిలోని పోరంబోకు,అనాధీన,ప్రభుత్వ భూములను స్థానిక భూస్వాములు కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని మంగళవారం తాహశిల్దార్‌కు స్థానిక సర్పంచ్ పిట్టి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా పోరంబోకు, అనాదీనం, ప్రభుత్వ భూములను నుంజల మధు,నుంజల జగదీష్ లు అక్రమంగా ఆక్రమించుకుని ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని,ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు చేసిన సర్పంచ్ పిట్టి ప్రవీణ్ త్వరలో గ్రామస్తులను కూడగట్టుకుని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విలేకరులకు తెలిపారు.

## గాయత్రీ దేవి అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరి దేవి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారండిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ దేవి రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్నశ్రీ మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్'తో మహిళలకు మరింత ఆరోగ్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ కలుగుతుందని అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, పేర్కొన్నారు. కుప్పం ఏరియా హాస్పిటల్ లో మంగళవారం స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలు ఆరోగ్య పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని,ప్రతీ ఒక మహిళలు ఆరోగ్య కారణాలు స్క్రీనింగ్ ద్వారా చూపించుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టాటా హెల్త్ కేర్ సెంటర్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అనారోగ్యంగా ఉన్న కొంతమందికి న్యూట్రిషన్ ఫుడ్ ను అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, రెస్కో చైర్మన్ ప్రతాప్, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, కుప్పం జనసేన పార్టీ అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని వెదురుకుప్పం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రూప సుందరి తెలిపారు. మండలంలో 2250 కేజీల మొక్కజొన్న విత్తనాలు, 700 కేజీల హైబ్రిడ్ మల్టీకట్ ఎర్ర జొన్న విత్తనాలు అన్ని పశు వైద్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. మార్కెట్ రేటు ప్రకారం కిలో మొక్కజొన్న విత్తనాలు 68 రూపాయలు కాగా ప్రభుత్వం రాయితీపై 17 రూపాయలు, కిలో ఎర్ర జొన్న విత్తనాలు మార్కెట్ రేటు ప్రకారం 92 రూపాయలు ఉండగా, ప్రభుత్వ రాయితీ పై 23 రూపాయలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పశుగ్రాస విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావలసి ఉంటుందని తెలియజేశారు.

## ఎన్‌బికెఆర్ లో 2025-2028 బ్యాచ్ నేవీ ఎన్ సీసీ సెలెక్షన్లు



కోట, మేజర్‌న్యూస్: మండలంలోని విద్యానగర్‌లోని ఎన్బికేఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో 10(A) నావల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు ఆధ్వర్యంలో 2025-2028 బ్యాచ్ నేవీ యన్ సీసీ సెలెక్షన్లు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికలు అసోసియేట్ నయన్ సీసీ ఆఫీసర్ డా. వి. మల్లికార్జున రెడ్డి పర్యవేక్షణలో పర్మనెంట్ ఇన్స్ట్రక్టర్లు శ్రీ వైకుంఠం,బి. లక్ష్మణ కుమార్ నిర్వహించారు. ఎంపికలలో మొత్తం 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 40 మంది బాలికలు, 140 మంది బాలురు ఉన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను చూపించేందుకు కఠినమైన పరీక్షలను ఎదుర్కొన్నారు. ఎంపికలలో ఫిజికల్ టెస్టులు, రన్నింగ్, పుష్అప్స్, పుల్అప్స్, మెంటల్ టెస్ట్: రాత పరీక్ష,వ్యక్తిత్వ అంచనా: ఇంటర్వ్యూ అన్నీ సమగ్రంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా సి సర్టిఫికేట్ లో ఏ గ్రేడ్ సాధించిన వారు,సర్వీసెస్ సెలెక్షన్ బోర్డు స్పెషల్ ఎంట్రీ,పోలీస్, పోస్టల్, డిఫెన్స్ శాఖల్లో రిజర్వేషన్ పొందే అర్హత కలిగి ఉంటారని తెలిపారు. యన్ సి సి ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం డా. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ యన్ సీసీ శిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. శిక్షణ ద్వారా విద్యార్థులు నాయకత్వ నైపుణ్యాలు,వ్యక్తిత్వ వికాసం,దేశ సంస్కృతి పట్ల అవగాహన,సామాజిక చైతన్యం,జట్టు భావన, క్రమశిక్షణ, బాధ్యతా భావం అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఎన్బికేఆర్ఐఎస్టి డైరెక్టర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులందరూ యన్ సీసీ లో తమ భవిష్యత్తును వెలిగించాలని ఆకాంక్షిస్తూ, కాలేజీ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది.

## మహిళా ఆరోగ్యంతోనే సుస్థిర భారతదేశం ఆవిర్భావం

**-జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుధారాణి**



**యాదమరి, మేజర్‌న్యూస్:** సుస్థిర భారతదేశ ఏర్పాటుకు మహిళ ఆరోగ్యంతోనే సాధ్యమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సుధారాణి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మోర్ దాని పల్లి గ్రామంలో జరుగుతున్న ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం గురించి ఆలోచించిన దేశ ప్రధాని మోదీ ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే స్వస్తినారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు. కౌమార దశలో నుంచి వృద్ధాప్యం వరకు అన్ని విధాల మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం బలవంతమైన కుటుంబంగా రూపాంతరం చెందుతుందన్నారు. అలాంటి శక్తివంతమైన కుటుంబాలతోనే గ్రామాలు జిల్లా రాష్ట్రం వెరసి సుస్థిర భారతదేశం ఏర్పాటు సాధ్యమన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాసయ్య క్యాన్సర్, పోషణ అభియాన్ కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు. పరీక్షలో ఎవరైనా అనుమానికంగా గుర్తిస్తే అలాంటి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అక్కడినుండి జిల్లా ఆసుపత్రులకు మెరుగైన వైద్య చికిత్సల కోసం తరలిస్తామన్నారు. కుటుంబం ఎదుగుదల కోసం ప్రతినిత్యం పాటుపడే మహిళలు వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అందువల్లనే వివిధ రకాల వ్యాధుల బారిన పట్టునట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఈ సందర్భంగా మహిళలకు గుర్తు చేశారు. ఒకప్పుడు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అనే నినాదం ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల ఆరోగ్యమే భారతదేశ ఉన్నతికి పునాదులు అన్న విధంగా మారిపోయిందన్నారు. ప్రధానమంత్రి మహిళల కోసమే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సుధారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి. మోర్దాన్ పల్లి పంచాయతీ కార్యదర్శి రాజా. బుత్తిరెడ్డిపల్లి సర్పంచ్ వాసుదేవరెడ్డి. హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి సెల్వరాణి హెల్త్ అసిస్టెంట్ సురేంద్రరెడ్డి ఎమ్మెల్ హెచ్ పీ లు విష్ణు ప్రియ భానుప్రియ లోకేశ్వరి దుర్గా ప్రసన్న దీక్ష మహిళా ఆరోగ్య కార్యకర్తలు ప్రేమ కళ్యాణి శైలజ అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్కావెంజర్స్ కాలనీలో పోషణ్ మాసోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్ :** పోషణ్ మాసోత్సవాలలో భాగంగా అరుంధతి పాలెం, మాతమ్మగుడి, స్కావెంజర్సకాలనీ అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ఆర్ సుజన ఆద్వర్యంలో నిర్వహించడమైనది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో "స్థానికానికి మద్దతు-గ్రామీణ శక్తికి మార్గం, పోషణకు బలమైన పునాది". అనే అంశంపై తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. స్థానికంగా లభ్యమయ్యే చిరుధాన్యాలు. పప్పు ధాన్యాలు, ఆకుకూరలు కూరగాయలు, పండ్లు వంటి పోషకాల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి పిల్లలకు తాజా కూరగాయలు, ఆకుకూరలు అందించడం, స్థానికంగా తయారయ్యే విద్యా బొమ్మలు, ఆటవస్తువులను, పోషణ అవగాహనకు ఉపయోగించాలి, పారంపర్య కళలు, హస్తకళల ద్వారా పిల్లల సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మస్తానమ్మ, మహేశ్వరి, పద్మ, ప్రేమకుమారి పాల్గొన్నారు.



## బాలసదనంలో రాష్ట్రీయ పోషణ మాసం



**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు రెండో పట్టణ పరిధిలోని నరశింగ రావు పేట సెక్టారు లోని బాలసదనం అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఓ మెహబూబి, సూపర్ వైజర్ హైమావతిలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ " 8వ రాష్ట్రీయ.పోషణ మాసం " కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఈ నెల 17 వ నుంచి అక్టోబర్ 16 వ తేది కేంద్రాలలో నిర్వహించ బడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోత్స్న, పి. సుప్రియ, ఆయాలు కలై వాణి, ఏఎన్ఎం శారద, ఆశ వర్కర్లు,తల్లులు, యువత పాల్గొన్నారు.

## ముత్యాలపాడులో స్వస్థ్‌నారీ సశస్త్ అభియాన్



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ముత్యాలపాడు గ్రామపంచాయతీ సచివాలయం వద్ద స్వస్త్ నారీ స్వశస్త్ అభినయన్ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో స్త్రీలకు క్యాన్సర్,టి.బి మొదలైన దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లయితే గుర్తించి చేసి వారి వివరాలను ప్రభుత్వానికి పంపించి వారికి చికిత్స చేయుటకు కూటమి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని చిల్లకూరు ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరాఫత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి లు మరియు అంగన్వాడి సిబ్బంది పౌష్టిక ఆహారం గురించి స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ముత్యాలపాడు ప్రజలకు అనేక రకాలైన పరీక్షలు జరిపి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుకమ్మ, అంగన్‌వాడి వర్కర్లు నాగమ్మ, షాకీరా, కిస్టమ్మ, సహాయకురాలు తేజోవతి, హెల్త్ సూపర్‌వైజర్ అన్నపూర్ణమ్మ, రవి, ఎఎన్‌ఎం జ్యోతి, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం నియోజకవర్గ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుంది

**- బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రజల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష సెంటర్ ను కుప్పం ప్రాంతంలో ప్రారంభించినందుకు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, నటసింహం, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి మంగళవారం అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి కుప్పం నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారని చెప్పారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చంద్రబాబు నాయకత్వంలో పనిచే యడానికి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మోట్లచేను పంచాయతీ, నారుమను కొట్టాలు గ్రామంలోని మురళి కుటుంబ సభ్యులను తెలుగుదేశం నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభి వృద్ధి కోసం పనిచేస్తున్న తీరు చూసి టీడీపీలో చేరామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్,కడ కమిటీ సభ్యులు రామచంద్ర, రాష్ట్ర తెలుగు యువత నాయకులు చెక్కునత్తం మణి, రాజారామ్ బాబు, కనకరాజు, విభూషణ్, మనోహర్, తిరుపతి, సుబ్రమణి, ఎత్తిరాజులు, హైదర్ భాష, ప్రకాష్, సంతానం,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి స్థలం పరిశీలన



**శాంతిపురం మేజర్‌న్యూస్:** శివరాంపురం గ్రామపంచాయతీలోని ఒడ్డు వంక ఎస్టి కాలనీ మంజూరైన సిసి రోడ్డును పని ప్రారంభించుటకు స్థలాన్ని ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ ఏఈపిఆర్ నాగేంద్ర రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత నెలలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఒడ్డువంక ఎస్టి కాలనీలో సర్వే నిర్వహించి ప్రజలకు వ్యక్తిగత సామూహిక అవసరాలను గుర్తించి మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగా ప్రజల కోరిక మేరకు జిల్లా పరిషత్ నిధులతో ఆరు లక్షల రూపాయలు సిసి రోడ్డుకు మంజూర అయిందని త్వరలో వీటి పనులు ప్రారంభిస్తామని అన్నారు ట్రైబల్ కుట్టు శిక్షణను తనిఖీ చేసి నిర్దేశించిన శిక్షణ కాలంలో శిక్షణను పూర్తి చేసుకున్న తర్వాత జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు చేపడతామని ఎంపీడీవో కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.


# జోషనిక్ కేబుల్ నెట్‌వర్క్ - ఏపీ ఫైబర్ నెట్‌వర్క్ సేవలు నిలిపివేత..!

**ప్రభుత్వం నుండి ఏపీ ఫైబర్ సేవలకు తగిన మద్దతు లభిస్తే సేవలు కొనసాగించడానికి సిద్ధం**

**అక్టోబర్ 1వ తేదీ నుండి రీఛార్జ్ సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నాం**

**భాగ్యలక్ష్మి త్రిలోక్, జోషనిక్ కేబుల్ నెట్‌వర్క్, కుప్పం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** జోషనిక్ కేబుల్ నెట్‌వర్క్ – ఏపీ ఫైబర్ నెట్‌వర్క్ సేవలను అక్టోబర్ 1వ తేదీ నుండి రీఛార్జ్ సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు. కుప్పం జోషనిక్ కేబుల్ నెట్‌వర్క్ భాగ్యలక్ష్మి త్రిలోక్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని ఏపీఫైబర్ వినియోగదారులకు తెలియజేయదలచినది ఏమనగా మా జోషనిక్ కేబుల్ నెట్‌వర్క్ ద్వారా ఇప్పటివరకు వినియోగదారులకు ఏపీఫైబర్ కేబుల్




సేవలను అందిస్తున్నాము. మా సంస్థ ప్రధాన నిర్వాహకులలో ఒకరైన డిఎస్.త్రిలోక్ నాయుడు అనారోగ్య కారణంగా ప్రస్తుతం ఈ సేవలను నేను (భార్య భాగ్యలక్ష్మి త్రిలోక్) నిర్వహిస్తున్నాను. ఇటీవలి కాలంలో ఏపీ ఫైబర్ ద్వారా దాదాపు 873 సెటప్ బాక్స్ కనెక్షన్లు నిలిపివేయబడడం వల్ల, మా సంస్థకు నెలకు సుమారు రూ.51వేలు వరకు ప్రభుత్వానికి రెంటల్ చెల్లింపులు చేయాల్సి వస్తోంది. అదనంగా, ఓఎల్‌టికీ సంబంధించి బ్యాటరీ బ్యాకప్ సదుపాయం లేకపోవడం వలన విద్యుత్ సరఫరా నిలిచి పోయినప్పుడు వినియోగదారులకు సేవలు సక్రమంగా అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం అందకపోవడంతో ప్రస్తుతం కేవలం 568 సెటప్ బాక్స్‌లు మాత్రమే యాక్టివ్‌గా ఉండి సేవలు అందిస్తున్నామని, ఈ పరిస్థితుల్లో భారీ ఆర్థిక నష్టం కలుగుతూ ఉండటంతో పాటు నా భర్త ఆరోగ్య సమస్యల కారణంగా ఈ నష్టాన్ని భరించడం, సంస్థను ముందుకు కొనసాగించడం చాలా క్లిష్టంగా మారిందన్నారు. అందువల్ల అక్టోబర్ 1వ తేదీ నుండి రీఛార్జ్ సేవలను పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని..అయితే, ఆ తేదీకి ముందు రీఛార్జ్ చేసిన వినియోగదారులకు వారి గడువు (30 రోజులు) ముగిసే వరకు సేవలు కొనసాగించబడతాయన్నారు. ప్రభుత్వం నుండి ఏపీ ఫైబర్ సేవలకు తగిన మద్దతు లభిస్తే ఈ సేవలను తిరిగి పూర్తి స్థాయిలో కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు. లేనిపక్షంలో వినియోగదారులు తమకు అనుకూలమైన ఇతర నెట్‌వర్క్ సేవలను ఎంచుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదని.. అలాగే ఏపీ ఫైబర్ సెటప్ బాక్స్‌లను దయచేసి తమ సంస్థకు తిరిగి అప్పగించవలసిందిగా వినమ్రంగా అభ్యర్థించారు. సేవలు నిలిపివేత వల్ల వినియోగదారులకు కలిగిన అసౌకర్యానికి తాము హృదయపూర్వక క్షమాపణలు తెలుపుకుంటున్నాము అన్నారు.

# ఇరికిపెంట పంచాయతీలో కలెక్టర్ పర్యటన

**ప్రభుత్వ పథకాలు పొందడానికి లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాలు కలిగి ఉండాలి**

**పాయలగుట్ట, గువ్వలగుట్ట గ్రామ ప్రజలతో ముఖాముఖీ**

**సోమల/ పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాయలగుట్ట, గువ్వలగుట్ట గ్రామాలలో ఇరికిపెంట పంచాయతీ, చెన్నపట్నం చెరువులను స్కూటర్‌లో వెళ్ళి పర్యటించి గ్రామ ప్రజలతో మంగళవారం ముఖముఖీ మాట్లాడారు. తమ గ్రామానికి విచ్చేసిన కలెక్టర్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారా ఉపాధి పొందవచ్చునని, గిరిజన పిల్లలను తమ తల్లిదండ్రులు తప్పక బడికి పంపాలని, విద్య గిరిజన కుటుంబాలలో సమూల మార్పులు తెస్తుందన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. పాయలగుట్టలో ప్రజల సమస్యలను ఆరా తీయగా గ్రామప్రజలు పాయలగుట్టకు వెళ్ళే దారి సరిగాలేదని, శాశ్వత పరిష్కారం కోరారు. చెన్నపట్నం చెరువుకట్ట కింద వైపు గండిపడి ఉన్న గువ్వలగుట్ట దారిని పరిశీలించారు. గండిపడిన దారిలో కల్వర్ట్ నిర్మించడానికి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపా



లని పిఆర్ అధికారులను ఆదేశించారు. ఆధార్, రేషన్ కార్డులు లేని వారికి కార్డులు మంజూరు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. గువ్వలగుట్టలో యానాది కవిత పేరుతో భూమి పట్టా, బోర్ సర్వీసు ఇవ్వాలని రెవిన్యూ, విద్యుత్ శాఖకు ఆదేశాల జారీచేశారు. పాయలగుట్టలో 14 ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి ఒక లక్ష 50 వేలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్.హనుమంతు పేరుతో భూమి పట్టా, బోరుకు సర్వీసు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సుధాకర్, తహశీల్దార్ మధుసూదన్, ఎంపిడిఓ ప్రసాద్, ఇరిగేషన్ శాఖ అధికారి ఝాన్సీ, ఇరికిపెంట సర్పంచ్ రెడ్డెప్ప, ఏఎంసి ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు, ఇరికిపెంట చెరువు ఛైర్మన్ గల్లా బోస్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులలో పోకల జనార్ధన్‌కు అవకాశం కల్పించాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోకల జనార్దన్ కు త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని జనసేన పార్టీ అధిష్టానం



నిర్ణయించినట్లు సమాచారం. గత 14 సంవత్సరాలుగా ఉమ్మడిచిత్తూరు జిల్లాలో పోకల జనార్ధన్ జనసేన పార్టీ నాయకుడిగా పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. 2024 ఎన్నికలలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తన సామాజిక వర్గానికి చెందిన నాయకులను పార్టీ అధిష్టానం మేరకు అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. పుంగనూరు నియోజకవర్గం, పులిచెర్ల మండలానికి చెందిన ఈయన ఉమ్మడి జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు జనసేన పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తుండడంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టిలో పడ్డారు. దీంతో ఈయనకు త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవులలో పదవి తప్పనిసరిగా లభిస్తుందని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోకల జనార్ధన్ సినీ నటులు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో 2008 నుండి ఉండటంతో పాటు యువరాజ్యం జిల్లా కార్యదర్శిగా కూడా అప్పట్లో పనిచేశారు. జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి ఆ పార్టీలోనే కొనసాగుతూ వస్తున్నారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సూచనలు ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో పార్టీ అధిష్టానం ఆదేశించిన ఏ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయడంలో జనార్ధన్ క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని బలిజ సామాజికవర్గంలో మంచి పట్టున్న నేతగా గుర్తింపు కలదు. హుద్‌హుద్ తుఫాను సమయంలో తీవ్రంగా నష్టపోయిన చిత్తూరు జిల్లా రైతన్నలకు తన సొంత నిధులు పదివేల రూపాయలు చొప్పున పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ప్రతి ఏటా జిల్లాలోని పలు ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా ముందంజలో ఉన్నారు. ఇటీవల పార్టీ అధిష్టానం పిలుపుమేరకు విజయవాడలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ను పోకల జనార్ధన్ కలసి నామినేటెడ్ పదవులలో తనకు చోటు కల్పించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, పిఏసి సభ్యులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పార్టీ అధిష్టానానికి పోకల జనార్దన్ పేరును నామినేటెడ్ పదవికి సిఫారసు చేశారు. ఏది ఏమైనా త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవులలో పోకల జనార్ధన్‌కు చోటు దక్కుతుందని ఉమ్మడి జిల్లాలోని జనసేన పార్టీ కార్యకర్తలు ఆశిస్తున్నారు.

# శ్రీవారికి అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తెలంగాణ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిరుమల శ్రీవారికి రూ.60 లక్షలు విలువైన 535 గ్రాముల అష్టలక్ష్మీ చంద్రవంక కంఠిని మంగళవారం విరాళంగా అందించారు. ఈ మేరకు ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరిలకు ఆభరణాన్ని అందజేశారు.





# అమ్మవారి ఆలయాల్లో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. రెండవ రోజు మేడం దక్షిణ కాళికాదేవి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో బొమ్మల కొలువులో అమ్మవారు శైలపుత్రిగా కనిపించారు. ఏడు గంగమ్మ ఆలయంలో అమ్మవారు బ్రహ్మచారినిగా, ముత్యాల ఆలయంలో అమ్మవారు బాలాత్రిపుర సుందరిగా, పొన్నాలమ్మ ఆలయంలో అమ్మవారు లలితా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడంతో అమ్మవారి ఆలయాన్ని భక్తులతో కిటికిటలాడాయి.











# ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**ప్రకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించిన రైతులను సన్మానించిన కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరం లో జిల్లా ప్రకృతి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో, వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సమన్వయంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రకృతి వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించేలా విశ్వవ్యాప్తి చేయడం వ్యవసాయన్ని లాభదాయకంగా స్థిరంగా, వాతావరణన్ని తట్టుకోగలిగేలా చేయడం ప్రతి ఒక్కరికి సురక్షితమైన ఆహారాన్ని అందించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రాబోయే తరాలకు నీటిని సంరక్షించడం ఈ ప్రకృతి వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశాలన్నారు. గ్రామాలలో అనుకూలమైన పద్ధతులు ద్వారా రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చునని తెలిపారు, జిల్లాలో పాడి రైతులను అభివృద్ధి చేయడానికి, పశు గ్రాసం పెంచడానికి సహజ, సేంద్రియ వ్యవసాయ విధానాల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, గ్రామ, మండలస్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పెంపొందించడానికి కృషి చేస్తున్నదని, వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన, పశుసంవర్ధక శాఖలు, డిఆర్‌డిఏ, కృషి విజ్ఞాన కేంద్రాలు, గ్రామ పంచాయతీ, ఎంఎంటి, సిఆర్‌పి లు భాగస్వామ్యంతో ప్రకృతివ్యవసాయ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా శిక్షణ పొందిన సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు అవగాహనలో భాగంగా గతంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా లబ్ధి పొందిన కొన్ని విజయగాథలను ఉదాహరించాలన్నారు. అప్పుడు మాత్రమే రైతులు ముందుకు వస్తారన్నారు. జిల్లాలో వరి, వేరుశెనగ, కాయగూరలు ప్రధాన పంటగా ఉందని, వీటిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించేలా చూడాలన్నారు. వ్యవసాయ భూమిలో అధిక శాతం కృత్రిమ ఎరువులను వాడడం ద్వారా భూసారం తగ్గుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండే పంటలు వర్షాభావ పరిస్థితుల ను సైతం తట్టుకుని పెరుగుతాయన్నారు. శిక్షణ తరగతు లు ద్వారా ప్రాథమికంగా ఎంఏఓలు, ఎంహెచ్‌ఓలు, సంబంధిత మండల స్థాయి అధికారులు సిబ్బంది ప్రకృతి వ్యవసాయ విధానం, లాభాలు, మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకున్నప్పుడే గ్రామస్థాయిలో అవగాహన పెంచాలన్నారు. వ్యవసాయశాఖ గ్రామ పంచాయతీ, డిపిఎం, రైతులతో సమన్వయం చేసుకుని ప్రకృతి వ్యవసాయ క్లస్టర్‌లను ఎంపిక చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఆర్‌ఎస్‌కేలను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రతి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శిక్షణా తరగతులకు తప్పక హాజరు అయ్యేలా చూడాలన్నారు. ఉద్యానశాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో సహజవ్యవసాయ పద్ధతులను అవలంబించడానికి ప్రభుత్వం నేతృత్వంలో, కమ్యూనిటీ ఆధారి తంగా జరుగుతున్న ఒక కార్యక్రమ విధానాలు సేంద్రీయ పద్ధతుల ద్వారా ఆదాయ సముపార్జన తదితరులపై ఎస్‌హెచ్‌జిల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో అన్ని శాఖల విభాగాలు భాగస్వాములు కావాలన్నారు. అంతకు మునుపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు మన జిల్లాలో 35,211 మంది రైతులు 34,633 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని, జిల్లాలో 260క్లస్టర్లలో ఎన్‌ఎంఎంఎఫ్ ద్వారా ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లాలని ప్రణాళిక చేశామన్నారు. జిల్లాలో పకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించిన, సోమల వెంకటసుబ్బరాజు, నరేంద్ర, చందుకుమార్, సుజాత, సుమతి, నాగరాజు, చంగల్‌రెడ్డి, మహేష్, కవిత రైతులను జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలతో శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యానశాఖ డీడీ మధుసూదన్‌రావు డిఆర్డిఏ పీడి శ్రీదేవి, జిల్లా పశు సంవర్థకశాఖ అధికారి, ఆరిఫ్, సెరికల్చర్ జేడి పద్మావతి, డ్వామా పీడీ రవికుమార్, వ్యవసాయ జేడీ మురళీకృష్ణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.









# లోక్ కళ్యాణ మేళాను సద్వినియోగం చేసుకోండి : మెప్మా పీడీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూపొందించిన "లోక్ కళ్యాణ మేళా"ను వీధి విక్రయదారులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ జె.ఎఫ్రాయిం పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) తిరుపతి నగర పాలకసంస్థ పరిధిలోని వీధి విక్రయదారులు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పియం స్వనిది 2.0లో భాగంగా మొదట విడత 15 వేల రూపాయలు, రెండవ విడత రూ.25వేలను పెంచి విడుదల చేస్తున్నారని తెలిపారు. తిరుపతిలో మొత్తం 1835 వీధి విక్రయదారులకి రుణాలు వివిధ దశలలో మంజూరు చేసేందుకు గ్రౌన్డింగ్ చేయవలసి ఉన్నదని, డిజిటల్ ప్రోత్సాహకాలతో పాటు రుణాలపై క్రెడిట్ హామీ, వడ్డీ సబ్సిడీ మొదలైనవి మార్చి 2033 వరకు మద్దతు ఇవ్వబడతాయని తెలిపారు. క్రెడిట్ కార్డులకు క్రెడిట్ హామీ మార్చి 2035 వరకు మద్దతు ఇవ్వబడుతుందని, డిజిటల్ లావాదేవీని ప్రారంభించడానికి యుపిఐ లింక్ చేయబడిన రూపే క్రెడిట్ కార్డ్‌ను గరిష్టంగా రూ.30వేల పరిమితితో అందిస్తారని తెలిపారు. పీఎం స్వనిధి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులకు



సామాజిక, ఆర్థిక ప్రొఫైలింగ్‌ను నిర్వహించి ప్రోత్సహిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ వంటి సులభతరమైన వాటి ద్వారా లావాదేవీలు జరిగేలా చూస్తారని తెలిపారు. వీధి విక్రయదారులు, కుటుంబ సభ్యులకు అక్టోబర్ 2 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేబర్ ఆఫీసర్ రంగనాథ్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి అసంగటితరంగ కార్మికులు ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు. పియం శ్రమ యోగి మందాన్ పెన్షన్ స్కీం నందు 18 సంవత్సరాలపై బడిన వయస్సు వారు అందరు చేరవచ్చునని తెలిపారు. అన్ని బ్యాంక్ లలో పియం సురక్ష భీమ యోజన, పియం జీవన జ్యోతి భీమ యోజన, పియం జన ధన్ యోజన పథకాల ద్వారా లబ్ది పొందాలని తెలిపారు. ఆరోగ్య శాఖ డీటీఓ శాంతకుమార స్త్రీల ఆరోగ్యం, సమస్యల పరిష్కారాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సుధారాణి, మెప్మా టీఈ ప్రమీల, సిటీ మిషన్ మేనేజరులు యస్.కృష్ణవేణి, సోమకుమార్, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు పాల్గొన్నారు.

# బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలో గంగమ్మ

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, హెూమం, కుంకుమార్చన చేపట్టారు. అనంతరం బాలత్రిపు సుందరీ దేవి అలంకరణలో కొలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నైనార్ మహేష్‌యాదవ్, పాలక మండలి సభ్యులు యం.గుణ, భాగ్యవల్లి, బి.సుబ్రహ్మణ్యం, రాజా రుద్ర కిషోర్, వరలక్ష్మి, పి.విమల, టి.చంద్రశేఖర్, శ్యామల, యు.మధులత, లక్ష్మణ రావు, ఈఓ జయకుమార్ పాల్గొన్నారు. అలాగే కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వర అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు మీనాక్షి అమ్మవారి ఆలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ దిండికుర్తి నరసింహులు, సభ్యులు, ఆర్య వైశ్య కుటుంబ సభ్యులు ఆర్థిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మంగళం రోడ్డులోని బొంతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారు శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.







# ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న చంద్రగిరి

**శ్రీమూలస్థానమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం**

**మిరమిట్లు గొలుపుతున్న ఆలయం**

**నేడు పెద్దశేష వాహనంపై విహరించనున్న అమ్మవారు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. రేపటి నుంచి జరగనున్న ఉత్సవాలలో అమ్మవారు తొమ్మిది రోజుల పాటు వివిధ వాహనాలపై నవరాత్రులు ఊరేగనున్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయంలో మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ, ఆలయం చుట్టూ పూల డెకరేషన్, కేరళ వాయిద్యాలు, డోలుచప్పుళ్లు, ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులు అమ్మవారు ఈ రోజు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు చంద్రగిరి పురవీధుల్లో వివిధ వాహనాలపై విహరించనున్నారు. పురవీధుల్లో సైతం అధికారులు ఆలయ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పలువురు సభ్యులు అమ్మవారి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 23న ఉదయం 8.30 నుంచి 9.13 గంటల మధ్య కలశస్థాపనతో ప్రారంభం కానున్నాయి. 24న సాయంత్రం పెద్ద శేష, శ్రీలక్ష్మి, 25న గజవాహనంపై గజలక్ష్మిగా, 26న నంది వాహనంపై అన్న పూర్ణ దేవిగా, 27న గరుడ వాహనంపై నారాయణి దేవిగా, 28న హంసవాహనంపై సరస్వతీదేవిగా, 29అశ్వ వాహనంపై గాయత్రిదేవిగా, 30న సాయంత్రం సింహవాహనంపై రాజరాజేశ్వరిదేవిగా, అక్టోబర్ 1న పూలతేరుపై దుర్గాదేవిగా, 2న పుష్పపల్లకిలో మహిషాసుర మర్ధిని అలంకరణలో మూలస్థాన ఎల్లమ్మ భక్తులకు దర్శనమిస్తారు.



**నేడు పెద్ద శేషవాహనంపై విహరించనున్న అమ్మవారు...** దసరా ఉత్సవాల్లో భాగంగా చంద్రగిరి గ్రామదేవత మూలస్థానీ ఎల్లమ్మ ఆలయంలో నవరాత్రి బ్రహ్మో త్సవాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా గురువారం రాత్రి అమ్మవారు పెద్దశేష వాహనంపై లక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఉదయం ఎమ్మెల్యే నాని అమ్మవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణలో పాల్గొననున్నారు.



## బాలా త్రిపురసుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**నగరి, మేజర్‌న్యూస్ :** నింద్ర మండలం, కూనమరాజుపాళెంలో వున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహాలక్ష్మి అమ్మవారు బాలా త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. ఒకచేతిలో చిన్ముద్ర ధరించి,అభయ వరద హస్తాలతో బాలిక రూపంలో అవతరించి అజ్ఞాన చీకట్లను పారద్రోలి జ్ఞానాన్ని ప్రసాదింపచేస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్య తెలిపారు. మహిళలందరూ కలసి సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. అనంతరం నైవేద్యాలను సమర్పించి నవవిధ హారతులిచ్చారు. అనంతరం ఉభయదారులు వచ్చిన భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం శ్రీ మద్భాగవత ప్రవచనం,బాలికలచే స్తోత్ర పారాయణ గావించారు. శ్రీ గీతామందిర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానంద స్వామి వచ్చిన భక్తులకు ఆశీర్వచనము అందించారు.కార్యక్రమంలో గ్రామస్థులు,పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి అవతారంలో గ్రామదేవత



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలిసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా ఉదయ్ కుమార్ నందకుమార్ వారి కుటుంబ సభ్యులు, కృష్ణమ్మ కన్నా, చరణ్ రాజు ఈశ్వర్ ప్రసాద్ గాండ్ల బాలాజీ వారి కుటుంబ సభ్యులు, ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం నిర్వహణ తప్పనిసరి :ఎంపీడీఓ బాలాజీ




**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పారిశుద్ధ్యం తప్పనిసరిని ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం ముత్తుకూరు, కరసనపల్లి, పెద్దవెలగటూరు, అప్పిన పల్లి, శంకర్రాయలపేట, శివాడి, నిడిగుంట గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య పనులను, మంచినీటి ట్యాంక్ ల క్లీనింగ్ ,క్లోరినేషన్, తడి చెత్త- పొడి చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, తాగునీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, దుకాణాలు, హొటల్స్ వద్ద తప్పనిసరిగా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.శివాడి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఎంపీడీవో బాలాజీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శారదా దేవి , పంచాయతీ కార్యదర్శులు పద్మనాభ రెడ్డి, రామాంజులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శైలపుత్రి అలంకారంలో శ్రీ ఆరిమాని గంగమ్మ



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** శ్రీ శైలపుత్రి దేవి అలంకారంలో శ్రీఆరిమాని గంగమ్మ భక్తులకు దర్శన భాగ్యం మిచ్చారు. మండలంలోని వివి పురం గ్రామ పంచాయతీ ఆరిమాకుల పల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ఆరిమాని గంగమ్మ కు మంగళవారం నవరాత్రి ఉత్సవంలో భాగంగా శ్రీ శైలపుత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి వెంకటాచలపతి ఆచార్యులు అమ్మవారికి శ్రీ మహాగణపతి షోడశ పూజ, బాల గణపతి హోమం, శ్రీ శైలపుత్రిదేవి హోమం హోమం, మహా మంగళహారతి, అభిషేకము నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని పద్మావతమ్మ హిమాచలపతి రెడ్డి నిర్వహించారు .మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం బోడపాటి లోషిత్, బోడపాటి శరత్ అదేవిధంగా ఉభయ దారులుగా మంగుంట గ్రామస్తులు వ్యవహరించారు హరికథ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహాలు వెంకట్ రాయల్ ఎస్ఆర్ పురం మండల తాసిల్దారు లోకనాథ్ పిళ్లై టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు టి హిమాచలపతి రెడ్డి, పైనేని మురళి, సిద్దయ్య శెట్టి, జలంధర నాయుడు, హేమాద్రి యాదవ్ ,రమేష్ రెడ్డి, వెంకట రమణ తయ్యూరు పాయకట్టు 18 గ్రామాల ప్రజలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బగళా ముఖీ దేవిగా దుర్గాదేవి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువులో వెలసియున్న శ్రీ శక్తిపీఠం నందు మంగళవారం శ్రీ దశమహా విద్యా దేవతల దివ్యోత్సవములు, రెండవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీశక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతీ స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ బగళాముఖీ దేవికి విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ బగళాముఖీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "గిరిబలిజ" జీఓ రద్దు చేయండి

**- ఆర్డీఓకు "బలిజ సేన" నేతల వినతి**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన "గిరి బరిజ"జీవోను రద్దు చేయాలని బలిజ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తిరుపతి ఆర్డిఓ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మంగళవారం బలిజ సేన నాయకులతో కలిసి ఆర్డీఓను ఆయన కార్యాలయం నందు కలిసి గిరిబలిజ జీఓ రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30శాతంకు పైగా బలిజ, కాపు సమూహాలు ఎటువంటి రిజర్వేషన్లు లేక,అటు రాజకీయంగా అణిచివేతకు గురై ఉన్న తరుణంలో ఇలాంటి చిన్న కులాలను బలిజల పేరుతో కలుపుతూ బలిజలను అవమానిస్తున్నట్టు భావించవలసి వస్తుందన్నారు. అంతేకాక శ్రీకృష్ణదేవరాయలు కూడా బలిజ కులానికి చెందిన రాజు అని శాసనాల ద్వారా తెలిసిన విషయం విధితమే. దీనికి ఆర్డిఓ రామ్మోహన్ సానుకూలంగా స్పందించి సమస్యను పై స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బలిజ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తో పాటు..ధరణి కుమార్, కేఆర్.సుబ్రహ్మణ్యం, వాసు రామారావు,గోపి,బాసికర్ల రఘు,శిరీష, కోకిల పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతోనే సంపూర్ణ ఆరోగ్యం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రకృతి, ఆయుర్వేద వైద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం తెలిపారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్, ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంయుక్తంగా మంగళవారం వివి మహల్ రోడ్డులోని రవి ఆయుర్వేద వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసున్నిసాబేగం మాట్లాడుతూ సకల ఔషధాల ప్రకృతి నిధి ఆయుర్వేదమని, దానిని పరిరక్షించుకొని సహజ సిద్ధమైన ఔషధాలను ఉపయోగించుకుని ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులు నయం చేయవచ్చన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వెలుగు చూస్తున్న జబ్బులకు ఆయుర్వేద వైద్యం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రాచీన కాలం నుంచి కూడా ఆయుర్వేద వైద్యానికి గొప్ప గుర్తింపు ఉందన్నారు. కాలానుగుణంగా ఆయుర్వేద వైద్యం గురించి నేటి తరంలో చాలామందికి తెలియదన్నారు. ది మెడికల్ ప్రాక్టీసనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి రాజేష్ కుమార్ మాట్లాడుతూ మానవ జీవన శైలిలో సంపూర్ణ ఆరోగ్యానికి ఆయుర్వేదంలో అనేక పద్ధతులు ఉన్నాయని తెలిపారు. జనరల్ మెడిసిన్, పంచకర్మ, తో పాటు చిన్న పిల్లల జబ్బులు, స్త్రీల వ్యాధులు, అత్యవసర శస్త్ర చికిత్సలు వంటి విభాగాలకు సంబంధించిన వైద్య సేవలు పొందవచ్చన్నారు. రవి ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ ఎన్.రవికుమార్, డాక్టర్ పి ఎం జోత్స్న పాల్గొని ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ మహీంద్ర, కుమార్, ధనంజయ, సునిల్ నాయక్, డైరెక్టర్ జయశంకర్, సెక్రటరీ మణికంఠ, సభ్యులు, రోగులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం మంగళవారం పాప సముద్రం సర్పంచ్ చిట్టిబాబు,డాక్టర్ చంద్ర మహేష్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా మహిళలకు, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, వంటి పరీక్షలు, పౌష్టిక ఆహారం గురించి, ప్రజలకు తెలియపరుస్తూ గర్భవతులకు, ప్రత్యేకమైన, పరీక్షలు, చేపించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసూరి నారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, చంద్రశేఖర్, రుక్మని, సోనీ, ప్రభావతి, బుజ్జమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్ తోయజాక్షి, అంగన్వాడీ టీచర్లు జమున, గాయత్రి, గోవిందమ్మ, సరోజ, రుక్మిణి, ఆశలు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు అక్టోబర్ 31వరకు గడువు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఓపన్ స్కూల్ అడ్మిషన్లకు సంబంధించి 2025-28 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎస్ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాలకు వచ్చేనెల 31వరకు రూ. 200ల అపరాధ రుసుంతో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు మీసేవ, ఏపీ ఆన్లైన్ కేంద్రాల నుంచి దరఖాస్తు చేసుకుని అడ్మిషన్లు పొందాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు ఏపీ ఒపన్ స్కూల్ వెబ్సైటన్ను సంప్రదించాలని కోరారు.

## పుదీపట్లలో పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** పౌష్టికా హార వారోత్సవాలలో సందర్భంగా పుదిపట్ల, లదీగంలలో పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ ఎసిడిపిఓ సుజాత సూపర్వైజర్ సులోచనల ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం నందు తల్లులు వారి పిల్లలకు ఎలాంటి ఆహారం అందించాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందన్నారు. మన చుట్టూ ఉండే రసాయన రహిత ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. అనంతరం పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విజేత



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీ ఎస్వీయూ స్టేడియంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ పోటీలలో వర్సిటీ పరిధిలో సుమారు 15 కళాశాల జట్లు పోటీ పడగా ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మేరకు మంగళ వారం విజేత జట్టుకు ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం శివశంకర్ రెడ్డి ఛాంపియన్ షిప్ ట్రోఫిని అందజేసి బహుమతులను, దృవపత్రాలను అందజేశారు. విజేతలుగా నిలిచి ప్రతిభచూపిన విద్యార్థులను ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, వర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారుల ప్రతిభకు కారకులైన పీడీ అహ్మద్ ను అభినందించారు.

## మామిడి రైతుల అకౌంట్లో సత్వరం రూ.480 కోట్లు జమ చేయండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల అకౌంట్లో నేటికీ రూ: 480 కోట్లు జమ చేయకపోవడం దుర్మార్గమని ఉమ్మడిచిత్తూరు జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘం కార్యవర్గం తీర్మానించింది. మంగళవారం చిత్తూరు ఎస్టియు కార్యాలయంలో మామిడి రైతుల సంక్షేమ సంఘం సమావేశం డాక్టర్ జనార్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పల్ప్ ఫ్యాక్టరీలకు తోతాపురి మామిడి సరఫరా చేసి మూడు నెలలు దాటినా నేటికీ రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయక పోవడం దుర్మార్గమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 35 వేల మంది రైతులు 4 లక్షల టన్నులు మామిడి సరఫరా చేసిన నేపథ్యంలో15 రోజుల్లోగా బిల్లు చెల్లించాలని నిబంధనలు ఉన్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలు అటు ఫ్యాక్టరీలు,రాంపులు, రూ.8 చొప్పున ప్రభుత్వం నాలుగు చొప్పున రూ .480 కోట్లు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30లోగా చెల్లించకుంటే అక్టోబర్లో ప్రత్యక్ష ఆందోళనకు సంసిద్ధం కావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు, హేమలత, సి. మునీశ్వర్ రెడ్డి, కె.ముని రత్నం నాయుడు ఎ.ఉమాపతి నాయుడు, పి.భారతి, బి.మురళి సహాయ కార్యదర్శులు ఎం. లవ కుమార్ రెడ్డి కె.హరిబాబు, చంద్రమౌళిరెడ్డి, కె.సురేంద్రన్ కోశాధికారి, పిఎల్ సంజీవరెడ్డి, బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సూరవరిపల్లి గ్రామంలోని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో సురభి గోసంరక్షణశాలలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బాలత్రిపురసుందరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం రెండో రోజున నిర్వహించిన ధూని పూజ, గోపూజ, హారతులు, ఆధ్యాత్మికతో మహిళ భక్తులు సువాసినీ పూజలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. అంబా జగత్జనని త్రిపురసుందరి నామసంకీర్తనలు గానం చేయగా, చిన్నారులు అమ్మవారి స్తోత్రాలు జపించగా భక్తులను ఆకట్టుకున్నారు. దర్శన నిమిత్తం వచ్చిన భక్తులకు ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక మంజూరు చేయండి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** శ్మశాన వాటికను మంజూరు చేయాలని మండలంలోని189 కొత్తపల్లి సర్పంచ్ పెరిలా, గ్రామస్తులు మంగళవారం డిమాండ్ చేశారు. వివరాలలోకి వెళితే తమ గ్రామానికి ఇదివరకు స్మశాన వాటికగా ఉన్న స్థలాన్ని ఇటీవల ఎక్స్టెన్ రహదారి విస్తరణలో భాగంగా కోల్పోవడంతో అప్పటి నుండి కొత్తపల్లి గ్రామానికి చెందిన పాత చెరువు వద్ద స్మశాన వాటికను ఏర్పాటు చేసుకున్నామని అయితే వర్షాలు కురవడంతో ఇప్పుడు చెరువు వద్ద నీరు నిండిపోవడంతో శవాలను పూడ్చడానికి తగిన వసతి లేకుండా పోవడంతో పాటు చెరువు సమీపంలో శవాలను పూడ్చడం వలన నీరు కలుషితం అవుతుందని తెలిపారు. తమ గ్రామానికి ప్రత్యామ్నాయంగా స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక సర్పంచ్ పెరిలా మాట్లాడుతూ హరిజనవాడ నందు దాదాపు1700 మంది వరకు జనాభా నివసిస్తున్నట్లు, శ్మశాన వాటిక కోసం ఇప్పటికే జిల్లా కలెక్టర్కు పిజిఆర్ఎస్ నందు విన్నవించుకున్నామని, తాసిల్దార్‌కు వినతి పత్రం అందించామని, అధికారులు స్పందించి గ్రామానికి వెంటనే శ్మశాన వాటికను మంజూరు చేయాలని సర్పంచ్, పెరిలా గ్రామస్తులు కోరారు.

## గాయత్రీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం పలమనేరు పాతపేట లోని శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో గాయత్రీదేవి అమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రీ దేవి అలంకరణలో కొలువైన అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## యువత ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కోర్ ఎన్ హెచ్ ఓ చిత్తూరు సంస్థ సిబ్బంది పీఎం సద్దామ్, ఓ పీ లక్ష్మీ మంగళవారం నగరం లోని మురకంబట్టు నందు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, మహిళలు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో నైనేరమ్మ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని బియ్యాం పురం పంచాయతీ బియ్యం పురం పంచాయతీ పాత దే రాకండిగా గ్రామ సమీపంలో ఉన్న నేనే రమ్మ గుంట వద్ద వెలిసిన శ్రీశ్రీశ్రీ నై నేరమ్మ దేవస్థానం దేరాకుడి నందు దేవీ నవరాత్రుల్లో భాగంగా మంగళవారం గాయత్రీదేవి అలంకారంతో అమ్మవారు కొలువు తీరారు. ఈ కార్యక్రమానికి ఉభేదారులైన గుత్తి బొబ్బిలి గుత్తి ప్రమీల అమ్మవారికి మంగళ ద్రవ్యాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బి ఆనందుడు, వారి సతీమణి పీ గీతా, కార్య నిర్వాహకుడు డి ప్రకాష్ కే భాస్కర్ కే వాసుకే బొబ్బిలి బి హరినాథ్ రాజు గ్రామ ప్రజలు హాజరై అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం పూజ సేవా కార్యక్రమం జరిగింది. అనంతరం భక్తులకు చేత ప్రసాదాలు పంపిణీ చేశారు.



**బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అధి సంఖ్యలో దర్శించుకున్నారు.

## గాయత్రిదేవి అలంకాలంలో వైష్ణవి దేవి

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ



వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రులలో రెండవ రోజు గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి ఉదయమే ఆలయ అర్చకులు శ్రావణి అమ్మవారికి పంచామృత అభిషేకం చేశారు. ఈరోజు అమ్మవారికి మదనపల్లి కి చెందిన పాపిరెడ్డి ధర్మపత్ని ప్రమద ( ప్రవీణ్ కుమార్, ప్రతిమ, నవీన్ కుమార్, లక్ష్మి) ముక్కుపుడక సమర్పించారు. ఈరోజు ఉభయ దారులుగా ఉభయ దారులుగా మదనపల్లికి చెందిన ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని ప్రతిమ పుంగనూరు కు చెందిన పూలరమణ ధర్మపత్ని శ్వేతగా వ్యవహరించారు.

## హామీలు అమలు పరచడంలో చంద్రబాబు విఫలమయ్యారు

**- చిత్తూరు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ విజయానంద రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల మునుపు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విఫలమయ్యారని చిత్తూరు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ విజయానంద రెడ్డి తెలిపారు. మంగళవారం నగరం లోని 22వ వార్డు తేనబండ ప్రాంతంలోని వీరభద్రస్వామి కళ్యాణ మండపం నందు వైయస్సార్ సిపి స్టేట్ మహిళ విభాగం జనరల్ సెక్రటరీ, వైయస్సార్ కడప జిల్లా మహిళ విభాగం ఇంచార్జ్ లీనా రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ డాక్యుమెంట్ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ విజయానంద రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను మర్చిపోయారని, ప్రజలకు వాగ్దానం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కేవలం కాగితాలపైనే మిగిలిపోయాయని, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, అభివృద్ధి ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించారు. 22వ వార్డు ఇంచార్జ్, రాష్ట్ర వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీనా రాణి మాట్లాడుతూ మహిళా సాధికారత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిసి సంఘం నాయకులు జ్ఞాన జగదీష్, 5వ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అను, కె.పి శ్రీధర్, నారాయణ, అంజలి రెడ్డి , మురళి నాయకర్, కుమార్ రెడ్డి , జగ్గా ,అబిద్ , అస్లాం , షాబిద్ బాషా , భావా జాన్ అరుణ్ , రాజేష్, కుమరేష్ , జ్యోతి , జాన్ ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరళీకృత జీఎస్టీ పేద, మధ్య తరగతి ప్రజలు జీవనానికి సౌలభ్యం

**- బిజెపి నేత కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాలతో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణం బెరివారి మండపం వద్ద నుంచి నాలుగు మాడ వీధుల్లో భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, వర్తకులుతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గాలిగోపురం దగ్గర ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజల జీవన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సరళీకృతం కేంద్ర ప్రభుత్వం చేయడం జరిగినది. నిత్యావసర వస్తువులు, పేదలకు, విద్యార్థులకు ఉపయోగ పడే వస్తువులపై 0 శాతం, 5 శాతం గా, 18 శాతం వస్తువులు, లగ్జరీ వస్తువులు పైన 40 శాతం స్లాబ్ లుగా సంస్కరణలు చేయడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. దీంతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడం వల్ల మార్కెట్ పుంజుకుని దేశ ఆర్థిక వ్యవస్థ వేగవంతమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ప్రోగ్రామ్ కన్వీనర్ బీడీ బాలాజీ, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, భాగీర్థి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, పూజారి ప్రేమ్ కుమార్, నేతలు గరికపాటి రమేష్, చాగణం శైలజ, జీవి అమర్నాథ్, రమణారెడ్డి, యతీంద్ర రెడ్డి, మునివేలు, వేణు, రాజా, నరేష్, నాగరాజు, కుమార్ నాయుడు, ధర్మయ్య, గోపాల్, వాసు యాదవ్, భరత్ నాయుడు, పుణ్యం ఢిల్లి కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, మునిరాజ, రాజనాల, మురళి, హరి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన గోపాల్ కృష్ణా



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కానూరు గ్రామానికి చెందిన పెళ్లకూరు గోపాల్ కృష్ణా శనివారం చిల్లకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు.మండల కేంద్రమైన పెళ్లకూరు నందు గల పిఏసిఎస్ కార్యాలయం నందు పదవీ బాధ్యతల కార్యక్రమం నిర్వహించారు. చిల్లకూరు పిఏసియస్ వైస్ పర్సన్ కేవీ నాయుడు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన పదవీ దక్కించుకున్న పెళ్లకూరు గోపాల్ కృష్ణా కు టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,నాయుడుపేట ఏఎంసి వైస్ చైర్మన్ కిలారి గోపి,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గోగుతోటు మురళి,నాయకులు అక్కరపల్లి మాధవ్ రెడ్డి,నేలవల్లి సిద్దులయ్య నాయుడు,పునబాక పోలయ్య,పాలచురు నరేంద్ర యాదవ్,కృష్ణమ నాయుడు,వేలూరు హరి నాయుడు, ఏంపల్లి వెంకటేశ్వర్లు,కాండ్ర రమణయ్య,ప్రసాద్, మారాబత్తిన గురవయ్య,వేలూరు రమణయ్య, ముసిలిపేటి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే క్యాన్సర్ నివారణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మారిన జీవనశైలి ఆహారపు అలవాట్లతో మానవాళి క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని, అవగాహనతో క్యాన్సర్ వ్యాధి నివారణ సాధ్యమని టాటా ట్రస్ట్ అధికారి హేమంత్ పిలుపునిచ్చారు. రాస్, టాటా ట్రస్ట్, పద్మావతి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం జెల్. కాలనీ క్లస్టర్ సంబంధించి రాస్ సేవా నిలయంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ ప్రతి మహిళ క్యాన్సర్ పట్ల శ్రద్ధ వహించాలని, పొగాకు, గుట్కా, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువగా గర్భసంచి, రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, పరీక్షలు చేసుకుని తొలి దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ జయించవచ్చుని తెలిపారు. మహిళలు క్యాన్సర్ పై అవగాహన పెంచుకొని క్రమం తప్పకుండా సంవత్సరంకు ఒకసారి పరీక్షలు చేసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకొని వారి కుటుంబాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే పద్మావతి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ డి.హైమావతి మాట్లాడుతూ మహిళలందరూ 30 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి 120 మంది మహిళలు మధుమేహం రక్తపోటు హైపాటిస్ బి. పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది ఎల్ బాలాజీ, భ్రమరాంబ క్లస్టర్ లీడర్ దీప, మహిళలు పాల్గొన్నారు.

## స్కూల్స్ ఫెస్ట్‌లో ఆర్‌కే విద్యార్థులు ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యుఎస్ఓఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ లో ఆర్‌కే గ్రూప్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ చాటారని ఆ



సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో గ్రూప్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు చిత్రలేఖనం, ఇంగ్లీష్ స్పీచ్, గ్రూప్ డ్యాన్స్, డ్రామా, సైన్స్ ఫెయిర్ వంటి పోటీలలో తమ సృజనాత్మకత, నైపుణ్యం ప్రదర్శనతో ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ కె.వి.ఎన్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు జాతీయ స్థాయి వేదికలపై ప్రతిభ చాటుకోవడం గర్వకారణంగా ఉందని, ఈ విజయాలు వారి భవిష్యత్తుకు మరిన్ని అవకాశాలు అందుతాయని పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ ఆర్. కె విమల మాట్లాడుతూ స్పీచ్ లో వేద హర్షిత, గ్రూప్ డాన్స్, వేద గ్రూప్ డి.మనుశ్రీ, వేద, అమృత వర్షిణి, ఇతర అంశాలలో నరసింహారెడ్డి, జస్వంత్ పునీత్, దర్శన్, ఆర్.జస్వంత్, హేమంత్ రెడ్డి విజేతగా నిలిచారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో అప్పుస్మ నాయకులు డాక్టర్ విశ్వనాథ రెడ్డి, అప్పుస్మా జోన్ -4 ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, విశ్వచందన్ రెడ్డి, అన్నమయ్య డాన్స్ అకాడమీ డాక్టర్ శ్రీరామ్ బాబు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం



## విశ్వక్సేనుల వారి వాహనంలో ఊరేగింపు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుమల సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది.





రాత్రి 7 నుండి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణం జరుగనుంది. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం, బీజవాపనం అత్యంత ముఖ్యమైనది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటుతారు. నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరు పోస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టి ఇది అంకురార్పణం అయింది. అంకురార్పణ ఘట్టం తరువాత రంగనాయకుల మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. అంకురార్పణం అంటే విత్తనం మొలకెత్తడం. శాస్త్రాల ప్రకారం ఉత్సవానికి తొమ్మిది రోజుల ముందు అంకురార్పణం నిర్వహిస్తారు.

**ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం...** ప్రపంచ మానవాళి సంక్షేమాన్ని కాంక్షించడంతో పాటు శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యమైన ఆశీస్సులను భక్తులందరికీ అందించేందుకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను టీటీడీ నిర్వహిస్తుంది. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. గరుడవాహనసేవ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. భక్తులందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా శ్రీవారి వాహన సేవలతో పాటు మూలవిరాట్ దర్శనం కల్పించేందుకు టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులను ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీలలో వేచివుండే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచారు. భక్తులు మాడవీధుల్లోని గ్యాలరీల్లోకి ప్రవేశించేందుకు, తిరిగి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారీకేడ్లు, క్యూలైన్ల గేట్లుపటిష్టంగా ఏర్పాటు చేశారు.



## ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్ల విడుదల వాయిదా

**తిరుమల, మేజర్‌న్యూస్:** పరిపాలనా కారణాల వల్ల డిసెంబర్ 29, 30, 31 (వైకుంఠ ద్వార దర్శనం) తేదీలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం మరియు శ్రీవాణి బ్రేక్ దర్శనాలకు సంబంధించిన టిక్కెట్లు పరిపాలనా కారణాల వలన విడుదల చేయబడవు. ఈ టిక్కెట్ల విడుదలకు సంబంధించిన సవరించిన షెడ్యూల్‌ను త్వరలో టీటీడీ విడిగా ప్రకటిస్తుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.

## శ్రీవారి సేవకులు భగవద్బంధువులు

### టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులు భగవద్బంధువులు అని టీటీడీ చైర్మన్ బీ.ఆర్



నాయుడు అన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన శ్రీవారి సేవకులతో చైర్మన్ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ప్రతిసారి శ్రీవారి సేవకుల గురించే ప్రస్తావిస్తానని తెలిపారు. దేశంలోని ఎంతోమంది ప్రముఖులు శ్రీవారి సేవ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. తిరుమలకు విచ్చేసే భక్తుల్లోనే భగవంతుడు ఉన్నాడని, వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో శ్రీవారి సేవను మరింత బలోపేతం చేస్తామన్నారు. శ్రీవారి సేవావిభాగం పదింతలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శ్రీవారి సేవకుల సేవా కాలం ముగిసిన అనంతరం వారు భక్తులకు అందిస్తున్న విశేష సేవలకుగాను మరింత మెరుగైన స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిననిర్ణయం తీసుకుంటామన్నారు. టీటీడీ బోర్డుసభ్యులు నరేష్‌కుమార్ మాట్లాడుతూ భక్తులకు సేవనందిస్తూ భగవంతుని కైంకర్యం చేస్తున్న శ్రీవారి సేవకులు ఎంతో అదృష్టవంతులన్నారు. అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ భగవంతునికి భక్తునికి మధ్య అనుసంధానకర్తలుగా శ్రీవారి సేవకులు తమ సేవలు అమోఘంగా అందిస్తున్నారు. పని వేళలతో పని లేకుండా నిరంతరం భక్తులసేవలో అహర్నిశలు శ్రమించే టీటీడీ ఉద్యోగులకు ప్రతి విభాగంలోనూ నేడు శ్రీవారి సేవకులు వెన్నుదన్నుగా ఉంటూ భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. ముఖ్య నిఘా, భద్రతాధికారి మురళీకృష్ణ, శ్రీవారి సేవకుల సేవలు గణనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో ఫణికుమార్ నాయుడు, సీపీఆర్వో డాక్టర్ టి.రవి, అధికారులు పాల్గొన్నారు.





## భక్తి, నిబద్ధతతో విధులు నిర్వర్తించండి: అదనపు ఈఓ



**తిరుమల, మేజర్‌న్యూస్:** వార్షిక బ్రహ్మోత్స వాల సమయంలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన డిప్యూటేషన్ అధికారులు, సిబ్బంది మరింత భక్తి, నిబద్ధతతో పనిచేయాలని టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం తిరుమల ఆస్థాన మండపంలో డిప్యూటేషన్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంబంధిత ప్రాంతాల్లో ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో సమన్వయం చేసుకుని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. ఈసారి బ్రహ్మోత్సవాలను ఎంతో సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా రూపొందించామని, నిర్దిష్ట విధివిధానాలతో పాటు చెక్‌లిస్ట్‌లను కూడా సిద్ధం చేశామని, తద్వారా భక్తుల నుండి సరైన ఫీడ్‌బ్యాక్ పొందేందుకు వీలుకలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు, డిప్యూటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన టీడీపీ నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మోట్లచెను పంచాయతీ, నారుమానుకొఠాలు హరిజనవాడ లో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణంకు తెదేపా నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కొన్నేళ్లుగా ఈ వీధిలో ప్రజలు రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బందులు పడే వారిని వాటిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లచొరవతో ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, కడ కమిటీ సభ్యులు రామచంద్ర, రాష్ట్ర తెలుగు యువత నాయకులు చెక్కునత్తం మణి, రాజారామ్ బాబు,కనకరాజు, విభూషణ్, మనోహర్, తిరుపతి, సుబ్రమణి, ఎత్తిరాజులు, హైదర్ భాష, ప్రకాష్, సంతానం,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గాదంకి సచివాలయంలో పోషణమా కార్యక్రమం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం గాదంకి సచివాలయ పరిధిలో అంగన్వాడి కేంద్రం,వైద్య సిబ్బంది పోషణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి భువనేశ్వరి మాట్లాడుతూ స్వస్తి నారి స శక్తి పరివార్ అభియాన్ ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య పరీక్షలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణి మాట్లాడుతూ ప్రతిరోజు తీసుకునే ఆహారం కూరగాయలు ఆకుకూరలు, చిరుధాన్యాలు, ఏ సీజన్లో దొరికేటటువంటి పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. స్థానిక ఉత్పత్తులు పౌష్టికాహార పద్ధతులపై అవగాహన క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఆరోహర రెడ్డి, వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు చంద్రకళ రేవతి రాధమ్మ పుష్ప కుమారి గర్భవతులు బాలింతలు మహిళలు తల్లులు పాల్గొన్నారు.

## ఆత్మ ఆధ్వర్యంలో పాడి రైతులకు శిక్షణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆత్మ ఆధ్వర్యంలో పాడి రైతుల శిక్షణా కార్యక్రమం ప్రాంతీయ పశు వైద్యశాల నందు చెన్నూరు వైద్యశాల అధికారులచే నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గూడూరు మండలం పాడి రైతుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతులకు పాడిపశువుల పెంపకం ఆవశ్యకత , ఈ కాలంలో పశువులలో వచ్చే వ్యాధుల గురించి లేగ దూడల పెంపకం గురించి సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ బి సురేష్ అవగాహన కల్పించారు. పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులు, వెయ్యి దూడల ఉత్పత్తి పథకం, ( సెక్స్ సార్టెడ్ సెమెన్ ) 50% రాయితీ తో రైతులకు ఒక డోసు రూ.150 లకే ఎదకు వచ్చిన పశువులకు వేస్తారని డాక్టర్ బి.వి. సుబ్రహ్మణ్యం సహాయ సంచాలకులు, ప్రాంతీయ పశువైద్యశాల, తెలిపారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద బహువార్షిక పశు గ్రాసాల పెంపకం గురించి పశువులలో పశు గ్రాసాల ఆవశ్యకత గురించి డాక్టర్ రాజేష్ ఇంచార్జి పశు వైద్య అధికారి చెన్నూరు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గోపి నాయక్ వ్యవసాయ శాఖకు సంబంధించిన సూచనలను సలహాలను ఇచ్చారు.



# మంచాల వీధి పార్కులో పిల్లల ఆట వస్తువులు మార్చండి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** స్థానిక మంచాల వీధిలోని మున్సిపల్ పార్కు (రాజన్న పార్కు) నందు పిల్లలు ఆడుకునే వస్తువులు పాడైపోయాయి. కావున తక్షణం వాటిని మార్చాలని మున్సిపల్ అధికారులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సూచించారు.ఈ మేరకు మంగళవారం ఆయన పార్కు మొత్తం కల తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పార్కును గతంలో అమరరాజా ఫ్యాక్టరీ వాళ్లు రాజన్న పార్కు అనే పేరు పెట్టి పార్కులో పిల్లలకు కావాల్సిన ఆట వస్తువులు, ఇతర సౌకర్యాలను కల్పించారు. అయితే మధ్యలో వాళ్లు ఆ బాధ్యతల నుండి తప్పుకోవడం కారణంగా.. మున్సిపల్ కార్పొరేషన్ వారి పార్కు నిర్వహణ ఇప్పటివరకు చూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పార్కులో పిల్లలు ఆడుకునే వస్తువులన్నీ పాడైపోయి శిధిలావస్థకు చేరుకున్నాయి.తక్షణం ఆట వస్తువులను మార్పు చేసి పిల్లలకు సౌకర్యంగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల మీద ఉందన్నారు.పార్కు చుట్టూ కనకదారి మట్టితో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పార్కులో లైట్లు తగిన సంఖ్యలో లేనందువల్ల ఈ పార్కు సాయంత్రం 6 గంటల వరకే నిర్వహిస్తున్నారు.దీంతో సాయంత్రం ఏడు గంటలు అయిందంటే ఆ పార్కు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిపోతోందని వాపోయారు. లైట్ల సంఖ్య పెంచి కనీసం రాత్రి తొమ్మిది గంటల వరకు అయినా పార్కు ఓపెన్ లో ఉంటే..స్థానికులు అలాగే పార్కు చుట్టుపక్కల నివాసముంటున్న ప్రజలు తమ కుటుంబాలతో వచ్చి పిల్లలతో ఆహ్లాదంగా గడపడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పార్కు లోపల చెత్తకుండీలు ఉన్నాయి.వాటిని పార్కు వెలుగులకు మార్చి, పార్కు చుట్టూ పరిశుభ్ర వాతావరణం కల్పిస్తే ఎక్కువ మంది ప్రజలు రావడానికి ఆస్కారం ఉంటుంది.కావున మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని వందవాసి నాగరాజు కోరారు.



# కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలి

**నగరి, మేజర్ న్యూస్:** ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలి ఇప్పుడు జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ఆశాల జీతాలు సంబంధించి చర్చించి నిర్ణయం తీసుకోవాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎస్ఆర్ పురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆ యూనియన్ నాయకురాళ్లు చంద్రకళ అధ్యక్షతన ఎస్ఆర్ పురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న ప్రజలని వ్యాధుల పైన అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరంగా అప్రమత్తం చేస్తూ గర్భవతులను, ఇతర కారణాల వలన అనారోగ్యంగా ఉన్నవారిని పర్యవేక్షిస్తూ పనిచేశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరం. ఇప్పటికైనా గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశలు చేయి పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ మేము అధికారం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని చెప్పి అధికారం వచ్చే 18 నెలలు కావస్తున్న ఇంతవరకు ఆశా



వేతనాలకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం బాధాకరం. ఈ శాసనసభ సమావేశాలు సందర్భంగా ఆశాలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఆర్ పురం ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏం ఆర్ ఓ మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లాసహాయ కార్యదర్శి చంద్ర కళ ఏఐటీయూసీ జీడీ నెల్లూరు కార్యదర్శి గోవిందస్వామి, నియోజకవర్గ నాయకులు మోహన్ ఆశా వర్కర్స్ యూనియన్ ఎస్ఆర్ పుర నాయకులు కోకిల బుజ్జి జ్యోతి ఏ ఐ టి యు సి నాయకులు మల్లీశ్వరి ఇందిరా మంజుల పాల్గొన్నారు.



# పోషణ పక్వాడ్ వేడుకలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలోని కుప్పిగానిపల్లి గ్రామపంచాయతీ నందు పోషణ పక్వాడ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి కేందఅంగన్వాడి సూపర్ వైజర్ పుష్పవతి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సూపర్వైజర్ మాట్లాడుతూప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషణ అభయాల్లో భాగమై ఆరోగ్య పోషణ బలవర్ధమైన ఆరోగ్యకరమైన ఆహారం స్వీకరణ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు..మహిళలు గర్భవతులు మంచిపోషకాహార స్థితిలో పెరుగుదల సాధించడం ప్రధానమంత్రి పోషణ అభియాన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పట్నుండి మహిళా శిశు వృద్ధి మంత్రిత్వ శాఖ పోర్షన్ పదార్థాలను అవగాహన కార్యక్రమాన్నిజరుపుతుందన్నారు. పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందించేటట్లు చూపించారు. ప్రతి గ్రామాలలో తక్కువ ఆహార పదార్థాలను ఎక్కువ విటమిన్లను కలిగే ఆహార పదార్థాలు కలిగి తీసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషణ కలుగుతుందని పుష్పవతి తెలిపారు.ఆరు సంవత్సరాల లోపల పిల్లలను బరువు ఎత్తు వారి స్థితి సాధారణ స్థితికి వచ్చేటట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు తెలియజేయడం జరిగిందన్నారు. గర్భం నిర్ధారణమైన వెంటనే పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పంతులుగా జన్మిస్తారని గర్భవతులకు సూచించారు. సర్పంచ్ పెరిల్లా మాట్లాడుతూ పౌష్టికాహారంలో పోషణ విలువలను పెంపొందించడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈనెల అంగన్వాడి కేంద్రాల వద్ద పెరుగుదల బిడ్డలను ఎత్తు,మరియు బరువులను, పరీక్షించుకోవాలన్నారు పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పుష్పవతి లలిత. , అంగన్వాడి టీచర్ గిరిజ,దివ్యభారతి,మాధవి, శీలా,గాయత్రి, ఆశా వర్కర్లు, హెల్పర్, గర్భవతులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక



సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయానికి మధు కుమార్ గంట విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్ఫీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## స్పెక్ట్రోస్కోపీ పై విద్యార్థులకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ విసి ప్రొఫెసర్ ఎస్.వి.జె.లక్ష్మణ్ 92వ జయంతి సందర్భంగాపద్మావతి మహిళా వర్సిటీ భౌతిక శాస్త్ర విభాగం, ముంబైలోని రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా మంగళవారం స్పెక్ట్రోస్కోపీ ఫండమెంటల్స్ పొటెన్షియల్ అప్లికేషన్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విక్రమ్ సింహపురి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ.శ్రీనివాసరావు, ఎస్వీయు మాజీ విసి ప్రొఫెసర్ పి.మురళి, పద్మావతి మహిళా వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ టి.సుధ ముఖ్య అతిథులుగా హాజరై వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం ప్రాముఖ్యతను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన వికాసిత్ భారత్ దార్శనికత 1947 నాటికి స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలనే ఏపీ సీఎం దార్శనికత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ఎం.ఎల్.పి.రెడ్డి, రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.కె.జయశంకర్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, ఎస్వీయు భౌతిక శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.దేవ ప్రసాద్ రాజు, భౌతిక శాస్త్రాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొన్నగురకలలో స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్



**తవణంపల్లె, మేజర్ న్యూస్ :**తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జొన్నగురకల సచివాలయ పరిధిలోని కొన్నగురకల గ్రామంలో మంగళవారం "స్వస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల పరీక్షలు చేపట్టారు. అదేవిధంగా తల్లి %-% బిడ్డల ఆరోగ్య సేవలు, వృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిషోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయవ్యాధి స్క్రీనింగ్, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, ఆయుష్ సేవలు, టీకాలు మరియు మానసిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహనవేలు, డాక్టర్ ప్రియాంక, కమ్యూనిటీ హెల్త్ అధికారి జ్ఞానశేఖర్, పి.హెచ్.ఎన్, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఎం.ఎల్.హెచ్.పిలు, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబానికి పునాది అని, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్త్రీల ఆరోగ్య శ్రేయస్సు ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆరోగ్యవంతమైన సమాజం అందరి లక్ష్యం

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** ఆరోగ్యవంతమైన సమాజం అందరి లక్ష్యం అని పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ వాణిశ్రీ దేవి అన్నారు. మంగళవారం రొంపిచెర్ల మండలం, బొమ్మయ్యగారి పల్లి పంచాయతీ, రొంపిచెర్ల క్రాస్ అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలు, మహిళలు రక్తహీనతకు గురి కాకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. అలాగే పిల్లలకు డీవైఇ తో బొమ్మలు ఎలా తయారు చేయాలో తెలియజేశారు. అదే విధంగా పౌష్టికాహార స్టాల్స్ ఏర్పాటు చేసి వాటిలో పోషక విలువలను, ప్రాముఖ్యతను, తయారీ విధానాన్ని గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శిరీష, ఎంఎస్ కె గాయత్రి, అంగన్వాడీ కార్యకర్తలు సుస్మిత, నాగరత్నమ్మ, లక్ష్మీదేవి అంగన్వాడీ హెల్పర్ సరస్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు ప్రజల గళాన్ని అసెంబ్లీ వినిపించిన పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** వైసిపి ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజనలో అసంబద్ధంగా చేసి నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరును తిరుపతి జిల్లాలో కలిపారన్నారు. దీని వలన గూడూరు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని వాకాడు, చిట్టమూరు, కోట, చిల్లకూరు, గూడూరు మండలాలు, గూడూరు పట్టణంలోని ప్రజలు ఏదైనా పని నిమిత్తం, అధికారులను కలవాలని తిరుపతి వెళ్లాలంటే దాదాపుగా 150 కి.మీ ప్రయాణించాల్సి వస్తుందన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో మహిళలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో కూడా గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చున్నారని పేర్కొన్నారు. యువగళం పేరుతో మన నాయకులు నారా లోకేష్ బాబు నియోజకవర్గం నందు పర్యటించే సమయంలో చిల్లకూరు మండలం వరగలి గ్రామం నందు ప్రజలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి నూతన జిల్లా ప్రతిపాదనల్లో భాగంగా గూడూరు ను కూడా జిల్లా చేసే అవకాశం పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు, జిల్లా ను చేస్తే గూడూరు ప్రజలందరూ ఋణపడి ఉంటారని జిల్లా కానీ పక్షంలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపితే నియోజకవర్గం ప్రజలందరు ప్రభుత్వానికి ఋణపడి ఉంటామని తెలిపారు. శాసన సభ్యులు తమ్ముడు పాశం సురేష్, స్థానిక నాయకుల ద్వారా ట్రై సైకిల్ అందించారు. గూడూరు మునిసిపాలిటీ నందు సిబ్బంది లేక చాలా పనులు పెండింగ్ లో ఉన్నాయని, డిఇని కేటాయించాలని విజయవాడ నందు సిఇని కలసి లెటర్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇశ్రాయల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అతే విధంగా బిసి సెక్రటరీ మాధవి లతని కలసి నియోజకవర్గంలోని బిసి రెసిడెన్షియల్ స్కూల్స్ నందు ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలనీ, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ, అలాగే రోజు వారి వేతనంతో పనిచేస్తున్న వారిని అవుట్ సోర్సింగ్ పద్ధతిన చేర్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. బిసి బాలికల పాఠశాలకు గూడూరు పట్టణం నందు అన్ని వసతులతో నూతన ప్రైవేట్ భవనం ఏర్పాటు చేసినందుకు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ కి సెక్రటరీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇశ్రాయల్ కుమార్, పార్లమెంట్ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఈశంశెట్టి నటశేఖర్,నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు ఎండి అబ్దుల్ రహీమ్, పట్టణం ఉపాధ్యక్షులు ఆరికట్ల మస్తాన్ నాయుడు, తక్కిళ్ల పాటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## 13గం. పని విధానం కోసమే కార్మికులు ఓటేసి గెలిపించారా..?

**- యజమానులకుబిల్డింగ్ కార్మికులను బలి ఇవ్వడానికే రాష్ట్ర అసెంబ్లీ పనిచేస్తుందా..? సిఐటియు**

**పలమనేరు, మేజర్ న్యూస్:** శాసన సభలో నిన్నటి దినము పాస్ చేసిన 13 గంటల పని విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష గిరిధర్ గుప్త కార్యదర్శులు సుధాకర్, రాజా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కార్మికులందరూ కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది 8 గంటల పని విధానాన్ని 13 గంటలకు




పెంచడానికి మహిళా కార్మికులందరూ రాత్రి డ్యూటీ కావాలనే కూటమికి ఓటేశారా? అని ప్రశ్నించారు? మేము అధికారంలోకి వస్తే పని భారం తగ్గిస్తాము కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మెప్పు కోసం రాష్ట్రంలో ఉన్న కార్మికులను ఉద్యోగులను యజమానులకు బలి ఇస్తున్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఓట్లేసి ఎమ్మెల్యేలను గెలిపించింది. కష్టజీవులను కార్పొరేట్ ప్రైవేట్ కంపెనీలకు బలి ఇవ్వడానికేనా అని అన్నారు. 13 గంటలు పని 6 గంటలకు ఒకసారి అర్ధగంట రెస్ట్ ఇవ్వాలి. వారానికి 60 గంటలు మించకుండా పనిచేయించాలనే ఆలోచన, మహిళలకు పట్టపగలే సరైన రక్షణ లేక రోజుకు ఒకచోట హత్యలు అత్యాచారాలు మహిళలపై లైంగిక హింస జరుగుతూ ఉంటే అరికట్టి మహిళలకి మద్దతుగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం రాత్రి పని చేయాలానీ బిల్లు ప్రవేశపెట్టి పాస్ చేయడం అంటే మహిళల భద్రత పైన, కార్మికుల పైన ఉద్యోగులపైన ఈ ప్రభుత్వానికి అభిమానం కానీ దయ దక్షిణాలు గానీ లేవు అని అర్థమవుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానం వారానికి 6 రోజులు అంటేనే ఉద్యోగులు కార్మికులు మానసికంగా ఆరోగ్యంగా జీవించలేకపోతున్నారు. కావున వారానికి 5 రోజులకు పని భారాన్ని తగ్గించాలని ఆ విధంగా ఉంటేనే మంచి ఫలితాలు రాబట్టవచ్చని అనేకమంది మేధావులు కోరుతూ ఉంటే భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం 13 గంటల పని విధానాన్ని, మహిళలు రాత్రి వేళల్లో పని చేయాలా అనే బిల్లును పాస్ చేయడం చాలా దుర్మార్గం అన్నారు. కార్మికులు, మహిళలు, ఉద్యోగులను కార్పొరేట్ ప్రవేట్ పరిశ్రమలలో మనుషులను యంత్రాలుగా మార్చడానికి చేసే ప్రయత్నమే అని తెలిపారు. కావున కార్మికులు మహిళలు ఉద్యోగులు 13 గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయంతి, ధనమ్మ,వెంకటేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## జీయస్టీ, స్థానిక ఉత్పత్తి రంగానికి ఊతం -డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వికసిత్ భారత్-2047 సాధనే లక్ష్యంగా ఆత్మనిర్భర్ భారత్ కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీయస్టీ సంస్కరణలు ఊతమిస్తాయని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ బెనిఫిట్ ఇస్తూ, జియస్టీ 4 శ్లాబుల నుంచి 2 శ్లాబులకు పరిమితం చేయబడిందని, దీని వలన రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి సుమారు రూ. 15,000 ఆదా అవుతుందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్క వర్గానికి జీఎస్టీ పండుగ వచ్చిందని, 375 రకాలు వస్తువులపై ధరలు తగ్గింపుతో జీఎస్టీ పన్ను సంస్కరణలు అమలులోకి రావడం భారతదేశ ఆర్థిక వ్యవస్థ సాధించిన గొప్ప విజయం అని కొనియాడారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఊరట కలిగిస్తూ, రోజువారీ అవసరాల నుంచి గృహోపయోగ వస్తువులు వరకు ప్రతీదీ అతితక్కువ ధరలలో సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. కార్లు, బైకులు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలలో భారీ తగ్గింపు రావడం పేద,మధ్యతరగతి కుటుంబాలకు కాస్త ఊరటనిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజసేవలో భాగం కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు సమాజసేవలో భాగం కావాలని ఎస్వీడబ్లూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆమె మట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఒక ఊరిని దత్తత తీసుకుని ఆ ఊరిలోని పరిసరాల పరిశుభ్రత, అక్షరాస్యత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. దీంతో గ్రామాభివృద్ధి సులభతరమవుతుందన్నారు. అనంతరం రోటరీ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ వేమూరి జయరాం ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణకు విద్యార్థినులు సంకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ దివ్యవాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయి దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట సాయి దంత వైద్యశాల బృందం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డా శివసాయి ప్రసాద్ రెడ్డి, డా సాయి ప్రవీణ్, డాసమీరా, డా సారా గమ్య చేతుల మీదుగా రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం స్మీపంలో ఉన్న శ్రీ, సీతాఫల్ సంస్థలో సి.ఈ.ఓ.శశి కుమార్ దుగ్గసాని సహకారాలతో సంస్థ ఉద్యోగులకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు దంత ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరికి దంత పరీక్షలు నిర్వహించి వారికి తగిన చికిత్స గురించి సలహాలు ఇచ్చారు. వీటితో పాటు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు.



## కామాక్షి సదాశివేశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలం కందాడు సదాశివేశ్వర స్వామి దేవస్థానంలో రెండవ రోజు మంగళవారం కందాడు జి.మునిరెడ్డి, వనజ ఆధ్వర్యంలో అమ్మ వారికి పసుపు అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అమ్మవారి నిభక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ధర్మకర్త ధనంజయ స్వామి, నారాయణస్వామి, పండు స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో దాము, మల్లికార్జున, బాలకృష్ణ, విజయ్ కుమార్ కందాడు చుట్టు పక్కల గ్రామాలు ప్రజలు పూజల్లో పాల్గొన్నారు.





## గాయత్రీదేవిగా శ్రీపార్వతి దేవి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో వెలసిన పార్వతీ సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలల్లో బాగంగా మంగళవారం పార్వతిదేవి గాయత్రీ దేవిగా అవతరించి భక్తులకు దర్శనం కల్పించింది. ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం పూజలు, కుంకుమార్చన, లలిత సహస్రనామం, వేద పారాయణం, జరుగుతున్నాయి.

## 26 లోపు 2002 ఎన్నికల జాబితా అనుసంధానం పూర్తి చేయండి

### నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 2002





సంవత్సరపు ఓటర్ జాబితాతో 2025 జాబితాను ఈనెల 26లోపు అనుసంధానం చేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బిఎల్ఓలను ఆదేశించారు. 2002సంవత్సరపు ఓటర్ జాబితాతో 2025 జాబితా అనుసంధానం చేసే విధానంపై స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు మంగళవారం బిఎల్ఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులు అందరూ 2002 ఓటర్ల జాబితాతో 2025 జాబితాను అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మీ అందరికీ 2025 జాబితాలో 35 సంవత్సరాలు నిండిన వారి జాబితాను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రెండు సరిపోల్చుకుంటూ ఎవరెవరు ఎక్కడ ఉన్నారనేది గుర్తించాలని తెలిపారు. ఈ ప్రక్రియను సెప్టెంబర్ 26లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పి4 సర్వేపై సచివాలయ కార్యదర్శులకు డిజిటల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ రవి, తహసీల్దార్ సురేష్ బాబు, సిబ్బంది, బిఎల్ఓలు ఉన్నారు.

## ఘనంగా టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణోత్సవం

### అక్టోబర్ 4న బేటరాయస్వామి కొండపై భారీ ఏర్పాట్లు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని పరమసముద్రం పక్కన నెలకొని ఉన్న బేటరాయ స్వామి కొండపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబర్ 4న శ్రీవారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు కడ పిడి వికాస్ మర్మత్, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, పికేయం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు పేర్కొన్నారు. మంగళవారం శ్రీవారి కల్యాణోత్సవంకు సంబంధించిన ఏర్పాట్లపై కడపిడి వికాస్ మర్మత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీవారి కల్యాణోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల కోడలు ప్రాంతమైన కుప్పంలో ప్రసిద్ధిగాంచిన బేటరాయ స్వామి కొండపై నెలకొని ఉండు వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలకు నుండి వేలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. సుమారు 30 వేల మంది భక్తులు పాల్గొంటారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శ్రీవారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తామని టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా స్వామివారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెస్కో చైర్మన్ ప్రతాప్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, కుప్పం ఆర్డీవో శ్రీనివాసరాజు, డి.ఎస్.పి పార్థసారథి, ఎఫ్ఆర్ఓ జయశంకర్, కమిషనర్ శ్రీనివాసరావు, నాయకులు సంతోష్, వల్లప్ప, శివ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధి, ఏ.పీ.సీ.సీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాలు మేరకు



కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో తడ టౌన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉమ్మడి రాష్ట్ర నీటిపారుదల శాఖ బోర్డు అఫ్ డైరెక్టర్ అర్జున గురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా సెక్రటరీ రాజేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజుద్దీన్ వారి సూచనల మేరకు ఓట్ చోర్ గద్దె ఛోడ్ నిరసన కార్యక్రమం మంగళంవారం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చి నటువంటి రాజ్యాంగ విరుద్ధంగా దొంగ ఓట్ల గెలుపుతో పరిపాలన చేస్తున్నారని రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజల ఓటు హక్కులను హరించి వేస్తున్నారని ఎన్నికల కమిషనర్‌కి రాహుల్ గాంధీ మీడియా ముందర అనేక రాష్ట్రాలలో కొన్ని లక్షలు దొంగ ఓట్లను సాక్షాధారాలతో మీడియా ముందర రాహుల్‌గాంధీ బయటపెట్టిన ఇంతవరకు సమాధానం చెప్పలేదని చెప్పారు. భారత దేశ ప్రజలు ముందు బయట పెట్టాలని దొంగ ఓట్లతో గద్దె ఎక్కిన నరేంద్ర మోడీ గద్దె దిగే వరకు మన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు మొదలవుతాయని హెచ్చరించారు. నరేంద్ర మోడీ , ఓటు దొంగ గద్దె దిగు ఓట్ చోర్ గద్దె ఛోడ్ అను నివాదంతో నిరసన కార్యక్రమం చేపట్టి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని సంతకాలను పెట్టడం జరిగిందన్నారు.

## ముగిసిన తొలి విడత పీజీ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో పీజీ 2025 సెట్ నిర్వహణలో భాగంగా తొలి విడత ప్రక్రియ మంగళవారం ముగిసిందని కన్వీనర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలలో ధ్రువపత్రాలు సమర్పించి అడ్మిషన్లు పొందాలని కోరారు. రాష్ట్రంలోని 17 యూనివర్సిటీలలో ఈ ప్రక్రియ 21 విభాగాలలోని కోర్సులకు అడ్మిషన్ పూర్తయ్యాయని తెలియజేశారు. మిగిలిన సీట్లకు రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియపై ఉన్నత విద్యా మండలి ఆదేశానుసారం ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు.

## తిరుమలను భ్రష్టుపట్టించిన వైసీపీ

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ప్రపంచ స్థాయిలో ప్రసిద్ధిగాంచినటువంటి తిరుమల తిరుపతి దేవస్థానంలో 2023 ఏప్రిల్‌లో పరకామణిలో లెక్కింపులో భాగంగా జీయర్ మఠం ఉద్యోగి రవికుమార్ బంగారు డాలర్లు దొంగలించడం, చైర్మన్‌గా ఉన్నటువంటి భూమాన కరుణాకర్ రెడ్డి ఉండడం ఆ సమయంలో అక్కడ సీసీ పుటేజులు ద్వారా ఆ యొక్క దొంగలించినటువంటి రవికుమార్ మీద 2023 ఏప్రిల్ మాసంలో కేసు రిజిస్టర్ చేయడం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలుగుదేశం నేత రెడ్డివారి గురవారెడ్డి తెలిపారు. చైర్మన్‌గా ఉన్న కరుణాకర్‌రెడ్డి పూర్తి ఈఓగా ఉన్నటువంటి ధర్మారెడ్డి సహకారంతో రవికుమార్‌ని కాపాడే దాంట్లో భాగంగా పులివెందుల పంచాయితీ జరిగింది. రాజారెడ్డి రాజ్యాంగం స్థాయిలో మరి వారు లోకదాలత్లో కోర్టు ద్వారా సెప్టెంబర్ ఆరో తారీకు 2023 నందు అప్లై చేయడం అదే మాసం 9వ తారీఖున వాటిని సెటిల్ చేయడం రవికుమార్‌కి సంబంధించిన ఆస్తుల నుండి రూ.14కోట్ల 43 లక్షల పైచిలుకు స్వామివారికి గిఫ్ట్‌డిడ్ చేయించడం మినహాయించి నళ రవికుమార్‌కు సంబంధించిన వందల కోట్లను కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి తాడేపల్లి ప్యాలెస్ పెద్దలు కొట్టేయడం జరిగింది ఈ యొక్క వ్యవహారం అంతటిని తెలుగుదేశం పార్టీ తరఫున స్వామి వారి భక్తుల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం ఇది శ్రీవారికి చేసినటువంటి మహా అపచారముగా శ్రీవారి భక్తులంతా భావిస్తున్నారు. ఆ విషయాన్ని ఈరోజు మీడియా సమావేశం ద్వారా ప్రజలందరికీ తెలియపరుస్తున్నామన్నారు. అదేవిధంగా దేవుడు సూత్తు హుండీలో ఉన్నటువంటి కానుకలు కొట్టేసినటువంటి రవికుమార్‌ని చట్టపరంగా శిక్షించాల్సింది పోయి ఈరోజు ఆనాడు అధికారంలో ఉన్నటువంటి బాధ్యత కలిగిన నాయకులు ఉన్నటువంటి దేవస్థానం మండల చైర్మన్‌గా ఉన్న కరుణాకర్ రెడ్డి ఈఓగా ఉన్న ధర్మారెడ్డి ప్రోత్బలంతో తాడేపల్లి ప్యాలెస్ పెద్దల ప్రోత్సాహముతో మరి రవికుమార్‌ని కాపాడుతూ దేవుడు సొత్తుని దేవుడికి గిఫ్ట్ డీడ్ ఇవ్వడమనేది హాస్యాస్పదంగా ఉంది మరి ఇటువంటి వ్యక్తుల పాలనలో ఏవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు మచ్చ తెచ్చారు. అదేవిధంగా ఈ యొక్క ఉండిలో కానుకలను దొంగలించినటువంటి రవికుమార్ ఇష్యూలో ఆ యొక్క లోక్ అదాలత్ ద్వారా సెటిల్ చేసుకోవడాని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు కొట్టివేసి ఈ నాయకులందరికీ మొటికాయ వేయడం జరిగింది. మరి త్వరలో దోషులందరికీ సరైన శిక్ష హైకోర్టు ద్వారా ఉంటుందని శ్రీవారి భక్తులందరికీ తెలియ పరుస్తున్నామన్నారు. రవికుమార్ డాలర్లు దొంగలించారు వారిని శిక్షించాల్సిన పరిపాలన చేస్తున్నటువంటి నాయకులు 2023 లో కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి అప్పటి ప్రభుత్వ పెద్దలు శిక్షించకుండా ఈ యొక్క పులివెందుల పంచాయతీ రాజీ చేయడం ఎంతవరకు సమర్థ నీయం అని సూటిగా ప్రశ్నిస్తున్నాం అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి, ఏర్పేడు పిఏసిఎస్ ప్రెసిడెంట్ కందటి మహేష్ రెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి ఉమ్మడి జిల్లా మాజీయువత ఉపాధ్యక్షులు డి.నాగేశ్వరరావు పార్లమెంటు బిసి ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం మండల పార్టీ నాయకులు సదా శంకర్ నాయుడు మైనర్ బాలాజీ రావు చంద్రశేఖర్ రెడ్డి కెవి రమణ సోమశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ప్రయోజనకరం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** గర్భవతులు బాలింతలు పెరటి తోటల ద్వారా పోషకాహారం పొందవచ్చునని ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండలం కోఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎర్ర గుడిపాడు అంగన్వాడీ కేంద్రంలో శ్రీశిశు సంక్షేమ శాఖ ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా మంగళవారం పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లా డుతూ ప్రభుత్వం పౌష్టికాహారంగా అందిస్తున్న అటుకులు బెల్లం ఖర్జూరం పాలు గుడ్లు, బాలామృతం క్రమం తప్పకుండా తీసుకోవాలని కోరారు. గర్భవతులందరూ ఆరోగ్యకరమైన పండంటి శిశువుకు జన్మనివ్వాలని అభిలాషించారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లీలమ్మ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రియదర్శిని వెల్ఫేర్ అసిస్టెంట్ చందన అంగన్వాడి సహాయకురాలు రాజీ గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.



## రక్తహీనతపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ, ఎన్ఎస్ఎస్ బ్యూరో హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో బియ్యం ఉషా స్టాప్ ద్వారా మంగళవారం క్లినిక్‌తో కలిసి రక్తహీనత, స్క్రీనింగ్ న్యూట్రిషనల్ ఇంటర్వెన్షన్ పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా తక్కువ మధ్యస్థ రక్తహీనత ఉన్న విద్యార్థినులకు వర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్ సిబ్బంది హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ సాయిశ్రీ రక్తహీనత కౌన్సెలింగ్ చేపట్టారు. ఇందులో 100 మందికి పైగా వాలంటీర్లు రక్తహీనత స్క్రీనింగ్ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ లలితకుమారి, 1, 7, 14, 17, 18, 20, 21, 22 యూనిట్ల నుండి ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.




## విద్యార్థినికి వినికిడి యంత్రం పంపిణీ

**రొంపిచెర్ల–మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని జాండ్లవారి పల్లి గ్రామపంచాయతీ, గుండ్లకాడ పల్లికి చెందిన కె.వెన్నెలకు చిత్తూరు జిల్లా టీడీపీ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు షేక్ ఇర్షాద్ వినికిడి యంతాన్ని అందజేశారు. విద్యార్థిని కె. వెన్నెల బాగా చదువుకుంటున్నదని అయితే వినికిడి లోపం ఉండటంతో ఇబ్బంది పడుతున్నదని, వినికిడి యంత్రం కావాలని దివ్యాంగుల సంఘాన్ని ఆశ్రయించింది. దీంతో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ ఇర్షాద్ తన స్వంత నిధులు రూ.17 వేల తో వినికిడి యంత్రం ను కొనుగోలు చేసి విద్యార్థినికి అందజేశారు. రొంపిచెర్ల మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆమెకు భరోసా కల్పించి, వినికిడి యంత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మదలీ, మండల దివ్యాంగుల సంఘం నాయకులు రెహమాన్, ఆనంద రాజు, దిలీప్, జాఫర్, బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓంశక్తి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**నగరి మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో వెలసి ఉన్న ఓం శక్తి ఆలయంలో వైభముగా నవరాత్రి ఉత్సవాల ప్రారంభమైనవి అందులో భాగంగా అమ్మవారి విశేషా పుష్ప అలంకరణ 1008 కుంకుమార్చన అతి వైభవంగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం 550 మంది భక్తులకు అన్నదాన వితరణ చేయబడింది. విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు కుంకుమ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమం దాతలు రాజీ అమ్మవారు నారాయణవనం దేవి కైలాసం, రవికుమార్ మొదలైన వార పాల్గొన్నారు. ఆలయం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం పూజలతో పాటు మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నవరాత్రి ఉత్సవాలు పూర్తి అయ్యేంతవరకు దాతల సహకారంతో జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో సాంస్కృత కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.



## స్వచ్ఛత హీ సేవా-2025లో భాగంగా పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వచ్ఛత హీ సేవా- 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారి నరేంద్ర కుమార్, డిపిఓ సుశీల దేవి, ఎమ్ఐ ఎస్.మోహన్ రాజాతో పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రతిరోజు చేతులు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే గ్రామ మండల స్థాయిలో పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల స్థలాలు గుర్తించి వాటిని ప్రజలందరూ సహకారంతో శుభ్రంగా చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలన్నారు.



## స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఆకస్మిక తనిఖీ

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండలంకు చెందిన



కుమ్మరపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్త్రీలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలని అలాగే రక్తహీనత లేకుండా ఇన్స్టిట్యూషన్ డెలివరీ కచ్చితంగా చేసుకోవాలని శ్రీశక్తి భవిష్యత్తులో కుటుంబాలను బలపరచడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్‌లో జరుగునని ఈ మెడికల్ క్యాంపులో అందించేటువంటి వైద్యాన్ని గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని గర్భిణీ స్త్రీలకు మంచి పోషక ఆహారపు విలువలను ఇప్పించవలసిందిగా చిన్నపిల్లలకు సంపూర్ణ టీకాలను వేయించి వారి ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధారాణి తగిన సూచనలు సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోహిత్ చంగల్ రాయల్ మెడికల్ ఆఫీసం, సూపర్వైజర్ రమాదేవి హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యం ఎమ్మెల్యే హెచ్‌పి అనూష ఏఎన్ఎం ఉమా ఆశా వర్కర్లు ఎంపీహెచ్వో రమేష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సూక్ష్మజీవులపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

సూక్ష్మజీవుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పద్మావతి మహిళా వర్సిటీలోని సూక్ష్మవీక్షణ్ స్టూడెంట్ చాప్టర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రో బయాలజీ, మైక్రోబయాలజిస్ట్స్ సొసైటీ ఇండియాతో కలిసి వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ ప్రెజెంటేషన్‌లపై పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంబిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు, వైరాలజీ విభాగం ఎస్వియు డాక్టర్ జి. నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ఎంబిఎస్ఐ కార్యకలాపాలపై విద్యార్థులతో చర్చించారు.

అనంతరం ప్రొఫెసర్ పి.సువర్ణలతా దేవి సూక్ష్మజీవుల దినోత్సవం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సూక్ష్మజీవులు జీవితంలో అదృశ్య సహాయకులు, ఇవి ఆరోగ్యం, పర్యావరణం పరిశ్రమలలో కీలక పాత్ర పోషిస్తాయిన్నారు. అనంతరం విద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.ఉమా మహేశ్వరి దేవి, ప్రొఫెసర్ ఆర్.జయ మాధురి, డాక్టర్ ఎం.వాణి, డాక్టర్ కె.జ్ఞానేశ్వరి డాక్టర్ కె.రుక్మిణి వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.




## అట్టడుగు వర్గాల వారికి చేయూత ఇవ్వడానికే పిఫోర్ అమలు

### సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** అట్టడుగు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందించి వారి కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకే ప్రభుత్వం పిఫోర్ విధానం అమలుకు శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చెప్పారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన, పరిపాలన అధికారి త్రివిక్రమరావు పర్యవేక్షణలో పిఫోర్ అమలు స్వచ్ఛతహసేవ ప్రత్యేక డ్రైవ్‌పై పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జడ్పిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 3388 కుటుంబాలను పిఫోర్ ద్వారా బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఈ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలంటే సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పైగా పీ4 ప్రధాన ఉద్దేశం కూడా ఇదే అన్నారు. కానీ ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమ్మైన విధానం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ తరహా వినూత్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతంలోనూ శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ఇందులో భాగంగానే 1999లో కదులుదాం రండి మనం జన్మభూమికి, తల్లిపాల రుణం కొంత తీర్చటానికి నినాదంతో చేపట్టిన జన్మభూమి కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఎప్పటికప్పుడు తాగునీటిని క్లోరినేషన్ చేయించడం పంచాయతీ సెక్రటరీల బాధ్యత అన్నారు.తదనంతరం పిఫోర్ విధానం అమలుపై రిసోర్స్పర్సన్లు సాయి,శివయ్య వివరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఈఓ అండ్ ఆర్డి ముని రవికుమార్, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మిషన్ వాత్సల్య పై సమీక్ష సమావేశం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** మిషన్ వాత్సల్య పథకం అమలుకు అధికారులు మరింత సమన్వయంతో పనిచేసి మంచి లక్ష్యాలను తీసుకురావాలన్నారు నరసింహులు డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్, మంగళవారం మిషన్ వాత్సల్యపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ మిషన్ వాత్సల్య పథకం అమలుకు అధికారులు మరింత సమన్వయంతో పనిచేసి మంచి లక్ష్యాలను తీసుకురావాలన్నారు. సమాజంలో నిరాధారణకు గురైన బాలలకు రక్షణ కల్పించి వారికి మిషన్ వాత్సల్య కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, తదితర సౌకర్యాలను అందించి సమాజంలో వారిని అభివృద్ధి పథంలో నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషి చేద్దామన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన, సంతోషకరమైన బాల్యాన్ని అందించడమే ప్రధాన ఏజెండాతో ముందుకు అడుగులు వేయాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అయితే వీటిని మరింత పటిష్టం చేసేలా అధికారులు మరింత చొరవ చూపాలని అన్నారు. బాలల హక్కులు పరిరక్షణకు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని అప్పుడే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే నిలుపుదల చేసి, బాల్య వివాహం నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న 10 గృహాలకు అనుమతులు మంజూరు కొరకు సిఫార్సు చేయడమైనదని తెలిపారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు గ్రామస్థాయి కమిటీల్లో కన్వీనర్లుగా ఉన్నారు కాబట్టి కచ్చితంగా ప్రతినెల ఫిక్స్ చేసిన రోజున వారు బాలసంక్షేమ కమిటీ వారి తోటి మీటింగు నిర్వహించి బాలల సమస్యల గురించి గ్రామస్థాయిలో చర్చించవలెనని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే కేసులు పెట్టవలెనని చేయాలని, ఏటువంటి సమాచారం వచ్చినా అనుమానం వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. ఈ సంవత్సరం జనవరి నుంచి ఆగష్టు వరకు 25 బాల్య వివాహ కేసులు నమోదు కాగా వెనువెంటనే స్పందించి నిలుపుదల చేసి, వారికి కౌన్సిలింగు నిర్వహించి వారికి తిరిగి చదువు కొనసాగించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఫోక్సో బాధితులను బాలల సంక్షేమ సంఘము ముందు పోలీస్ వారు ప్రవేశపెట్టవలెనని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిని ఎస్ వసంత బాయి , మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి బాల కృష్ణ నాయక్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా క్రీడా అధికారి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, లాలప్ప, బాలల సంక్షేమ సంఘము, చైర్ పర్సన్ వసంత మిషన్ వాత్సల్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6 లక్షల జరిమానా

### తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పి. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 41/2017 ,కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా చామల రేంజ్, నాగపట్ల సెక్షన్ , నాగపట్ల వెస్ట్ బీట్ , బొబ్బాలబావి నిషేదిత రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఎర్రచందనం చెట్ల కోసం శేషాచలం అడవుల్లోకి ప్రవేశించి అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు లోని ధర్మపురి జిల్లాకు చెందిన అంఢీ, కాగా ఇతనిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికేందుకు అడవిలోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అవుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పి. శ్రీనివాస్ పేర్కొన్నారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

## నేడు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా నేడు సాయంత్రం 5.35 గం.లకు తాజ్ హోటల్ నందు ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన 6.20 గం.లకు తిరుమల గాయత్రి అతిథి గృహం చేరుకుంటారని, అనంతరం 7:40 గం.లకు బేడీ ఆంజనేయస్వామి గుడి వద్దకు ముఖ్యమంత్రి చేరుకుని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం గాయత్రి అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేస్తారు , గురువారం ఉదయం 9:10 నుండి 9:50 గంల వరకు వెంకటాద్రి నిలయం ట్విన్ కమాండ్ సెంటర్ ఇంటెలిజెంట్ క్రౌడ్ సైబర్ కంట్రోల్, శ్రీవారి ప్రసాదాల ఇంగ్రెడియెంట్స్ విజన్ బేస్ట్ సార్టింగ్ మెషిన్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు. అనంతరం 10:35 గంటలకు తిరుపతి (హోటల్ తాజ్ సమీప హెలిప్యాడ్) చేరుకుని, అనంతరం హెలికాప్టర్ ద్వారా అమరావతికి బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

### సమగ్ర శిక్షా చిత్తూరు ఏపీసి మద్దిపట్ల వెంకటరమణ



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్.** అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వం అందించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్షా చిత్తూరు ఏపీసి మద్దిపట్ల వెంకటరమణ తెలిపారు. మంగళవారం నగరి నియోజకవర్గం నందు గల ఎస్ జి ఎస్ ఉన్నత పాఠశాలలో బాలికలు , దివ్యాంగ విద్యార్థులకు అలంకో వైద్యుల సహకారంతో సమగ్ర శిక్షా సౌజన్యంతో మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా చిత్తూరు ఏపీసి మద్దిపట్ల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగ పిల్లలందరు ప్రభుత్వం అందించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మెడికల్ క్యాంపు కి హాజరైన వారందరూ అలింకో డాక్టర్ల సహకారంతో వైద్య నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపు నందు 75 మంది విద్యార్థుల్ను 75 మంది పేరెంట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగరి ఎం.ఈ.ఓ లు శ్రీదేవి, నమశ్శివాయ , సహిత విద్య సమన్వయకర్త జగ్గు మధు , మూడు మండలాల స్పెషల్ ఎడ్యుకేటర్లు , మూడు మండలాల ఐ ఆర్ ఎస్ ,భవిత సిబ్బంది పాల్గొన్నారు . జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో గత వారం రోజులుగా జరిగినటువంటి అసెస్మెంట్ క్యాంపు నందు మొత్తం 525 మంది దివ్యాంగ విద్యార్థులు డాక్టర్లచే వైద్య నిర్ధారణ పరీక్షలు చేసుకున్నారన్నారు.



# ముఖ్యమంత్రి వాహన కాన్వాయ్ ట్రయల్ రన్ భద్రతా ఏర్పాట్లు



### జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రేణిగుంట విమానాశ్రయం నుండి భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుమల వరకు వాహన కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**భద్రతా ఏర్పాట్లు:**

రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుపతి నగరం మీదుగా తిరుమల వరకు మొత్తం మార్గంలో భద్రతా కవచం ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్లలో ప్రత్యేక పోలీస్ పార్టీలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. శేషాచల అరణ్యంలో అడవిప్రాంతాలను సిబ్బంది జల్లెడ పట్టి పరిశీలించారు. మార్గమధ్యంలోని వంతెనలు, వాకిలీలు, భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలలో యాంటీ సబొటాజ్ చెకింగ్ నిర్వహించారు.సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల సహాయంతో కాన్వాయ్ మార్గాన్ని నిరంతరం పర్యవేక్షించారు.ట్రాఫిక్ పోలీస్ విభాగం వాహనాల కదలికలపై ప్రత్యేక నియంత్రణ విధించి, కాన్వాయ్ సమయాల్లో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించడానికి రెస్క్యూ టీములు, వైద్య బృందాలు, అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉంచబడ్డారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎటువంటి లోపం చోటు చేసుకోకుండా పోలీసులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యమంత్రి రాకపోకలు సాఫీగా జరిగేలా ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

